నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
15 ఫిబ్రవరి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



## జిల్లా అభివృద్ధికి
### అన్ని విధాల సహాయసహకారాలు
ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ : జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం జరుగుతోందని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. ఎంపీ కేశినేని నాని ఎంపీల్యాడ్స్ నిధులు రూ. 30 లక్షలతో కలెక్టరేట్‌లో నిర్మించనున్న సమావేశమందిరం, రికార్డ్‌రూంలకు 2లో

### ఏ కష్టం వచ్చినా..
# తోడుగా ఉంటాం

- మానవత్వంతో పనిచేసే ప్రభుత్వం మనది
- ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టాం
- వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం
- ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నాం
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ఆర్థిక సాయం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మానవత్వం ఉన్న ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరులో పలు చోట్ల అనారోగ్య కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి విడదల రజిని వరుసగా సమీక్షలు చేస్తున్నారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన శారదాకాలనీకి చెందిన పద్మ అనే యువతి కుటుంబాన్ని బుధవారం మంత్రి విడదల రజిని పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అక్కడే యూపీహెచ్‌సీలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 2

### బయోగ్యాస్ ప్లాంట్, గోల్డ్ క్లస్టర్‌లతో...
## సుస్థిర ఉపాధి, ఆదాయం
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాలో ఏర్పాటుకానున్న బయోగ్యాస్ ప్లాంటుతో పాటు ప్రారంభమైన గోల్డ్ క్లస్టర్‌తో సుస్థిర ఉపాధి, ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్.. పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో కలిసి బుధవారం సచివాలయం నుంచి వర్చువల్‌గా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, పరిటాల గ్రామంలో ఏర్పాటు చేయనున్న రిలయన్స్ బయో ఎనర్జీ–సీబీజీ ప్లాంట్‌కు శంకుస్థాపన, జగ్గయ్యపేటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) నిధులు రూ. 8 కోట్లతో ఏర్పాటుచేసిన గోల్డ్ క్లస్టర్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వర్చువల్‌గా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండి శివశక్తి పుణ్యశీల, డీఐసీ జీఎం ఎ.సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ బి.సాంబయ్య తదితరులతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విశ్వరూప గోల్డ్ స్మిత్ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం కలెక్టర్ డిల్లీరావు.. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ మిగతా 2లో...



## నేడు సీఎం రేపూడి రాక
వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం 2



## ప్రజల మనిషి
### తులసి ధర్మచరణ్



- అభిమానుల సమక్షంలో ధర్మచరణ్ జన్మదిన వేడుకలు
- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా
- వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ జన్మదిన వేడుకలు స్థానిక అరండల్ పేట 11/3 లోని వేద సీడ్స్ ఆఫీస్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఆఫీస్ సిబ్బంది, సన్నిహితులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ధర్మచరణ్ కట్ చేసారు. అనంతరం వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కష్టం, స్వయం కృషికి మారుపేరు ధర్మచరణ్ అని, పట్టుదలే ఆయన విజయమని, చిన్న వయస్సు నుంచే సేవని ఇంటి పేరుగా మార్చుకొని, ఏంతో మంది పేద విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థికంగా వెన్నంటే మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## ప్రజల మనిషి తులసి ధర్మచరణ్

ఉంటున్నారన్నారు. అవసరం అని వచ్చిన సామాన్య ప్రజలకు సాయమం దిస్తూ, వారి ఇంటి పెద్ద కొడుకులా అండగా ఉంటున్నారని కొనియాడారు. నలుగురికి సహయ పడాలనే ఆలోచన ధర్మచరణ్ మదిలో నిత్యం ఉంటుం దని కష్టపడటం ఆయన నైజం, విజయం సాధించటం ఆయన స్వభావ మన్నారు. ఏంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన నుంచే నేర్చుకోవాలని యువతకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్ లో ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన శైలిలో ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు మరింత చేరువ కావాలని డా. పి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల, వృద్ధాశ్రామం లో అన్నదానం ఏర్పాటు చేశారు తులసి ధర్మచరణ్ సన్నిహితులు, హోటల్ సుభాని నిర్వాహకులు తాడి శ్రీనివాస్, తిమ్మిశెట్టి కళ్యాణ్ ఆధ్వర్యంలో పెద కాకాని మండలం భ్రమరాంబపురం కాలనీలోని లీమా హోమ్ ఆశ్రమ పాఠ శాలలో నివశిస్తున్న చిన్నారులకు అన్నదానం ఏర్పాటు చేసారు. రెడ్డిపా లెంలోని మానవతా వృద్ధాశ్రమంలో డొంకెన మురళీకృష్ణ ఆధ్వర్యంలో అన్న దానం ఏర్పాటు చేశారు. ఆర్ఆర్కే క్యాటర్స్ అధినేత రేజేటి రామకృష్ణ ఆధ్వ ర్యంలో నల్లచెరువులో నిరాశ్రయులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతు ప్రతి ఏడాది ధర్మచరణ్ ఆర్థికంగా, పిల్లల అవసరాలకు తగ్గట్టు సాయం చేస్తున్నారని, ఆయనకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని, మరింత మంది పేద వారికి సాయం చేసే శక్తిని ఆయనకు దేవుడు సహకరించాలని తెలిపారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ తనపై చూపుతున్న ప్రేమానురాగాలకు ఏప్పటికి రుణ పడి ఉంటానని, తాను తలపెట్టే సామాజిక, సాంఘిక, రాజకీయ పనులలో తనతో తోడుగా వస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తానెప్పుడు మెగాస్టార్ చిరంజీవి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు విధేయుడుగా ఉంటానని, 2024 ఎన్నికల్లో పోటీ చేయాలని తనను దశా నిర్దేశం చేస్తే ఖచ్చితంగా గెలిచి చూపిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు తమ శక్తి కొలది పేద విద్యార్థులకు, వృద్ధులకు, పేదలకు సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. చిట్టెం లక్ష్మణ్, డా. కంఠా జగదీష్, సుంకర సతీష్, చెన్నంశెట్టి శివ, ఎంఎస్ఆర్ ఆంజనేయులు, కన్నసాని బాజి, యర్రబోతు వాసు, కన్నెగంటి బాలు, కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, రేజేటి రామ కృష్ణ, తన్నీరు శివశంకర్, వీరిశెట్టి సుబ్బారావు, గుర్రాల రంగారావు, గణేష్, చందు, బండ్రెడ్డి చందు, ఆళ్ళ శ్రీనివాసరావు, గుబ్బా సతీష్, గాజుల సాయి రాం, వేద సీడ్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం రేపూడి రాక

### వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం సీఎం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి 15 వ తేది ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో జరిగే వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొంటు న్నందున అక్కడి ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, శాసన మండలి సభ్యులు తలశిల రఘురాం, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు మేకతోటి సుచరిత తో కలసి పరిశీలించారు. అనంతరం సభా స్థలి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి నిర్వహణ ఏర్పాట్లపై అధి కారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హెలిప్యాడ్, సభా స్థలి ఏర్పాట్లు, బారికేట్లు, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించి జిల్లా కలెక్టర్ సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇ బ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. తాగునీరు అందు బాటులో వుంచాలని, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అధికా రులందరూ తమకు కేటాయించిన విధులను తప్పకుండా పాటించి ముఖ్య మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి.శ్రీఖర్, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, డీడీ గ్రౌండ్ వాటర్ వందనం, పంచాయితీ రాజ్ ఎస్.ఈ గుర్రం బ్రహ్మయ్య, డీడీ సాంఘీక సంక్షేమ శాఖ మధుసూధన రావు, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, డిఇఓ శైలజ, డిపిఓ శ్రీదేవి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి)

గుంటూరులో పలువురికి వాంతులు, విరేచినాలతో కూడిన అనారోగ్య సమ స్యలు నమోదయ్యాయని చెప్పారు. అందుకు కారణాలపై అన్వేషణ కొనసాగిం దని తెలిపారు. మంచినీటి సమస్యే కారణమై ఉండొచ్చనే అనుమానాలతో ప్రభావిత ప్రాంతాల్లో పాత పైపు లైన్లను పూర్తిగా తొలగిస్తున్నామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేస్తున్నామని తెలిపారు. మురుగు కాలువలకు సమీపంలోని మంచినీటి పైపు లైనులను మారుస్తున్నామన్నారు. ఈ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**మెరుగైన వైద్యం అందిస్తున్నాం..** మరోవైపు అనారోగ్య కారణాలతో గుంటూరు ప్రభుత్వాస్పత్రికి వస్తున్నవారికి మెరుగైన వైద్యం అందించేందుకు పూర్తి స్థాయి లో చర్యలు తీసుకున్నామని చె ప్పారు. ప్రత్యేక వార్డును ఏర్పాటుచేశామన్నారు. సిబ్బందికి సెలవులు తీసుకో వద్దని ఆదేశించామన్నారు. ప్రత్యేక వార్డులో పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. మందులు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచామన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేశామని చెప్పారు. నగరంలో మొత్తం ఏడు వైద్య శిబిరాలు నిర్వహించామని పేర్కొన్నారు. శారదాకాలనీ, లాంచెస్టర్ రోడ్డు, ఐపీడీ కాలనీల్లో ఇంటిం టి సర్వే కొనసాగుతోందన్నారు. శారదాకాలనీ మొత్తం మంచినీటి సరఫరా నిలి పివేశామన్నారు. వాటర్ట్యాంకుల ద్వారా మంచినీటి పంపిణీ కొనసాగుతోందన్నారు.

**ఉన్నతాధికారులతో సమీక్షలు..** మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలఉన్నతాధికా రులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి తగిన చర్యలు తీసుకున్నామని మంత్రి విడదల రజిని తెలిపారు. మెరుగైన వైద్యం అందించడం, మంచినీటి సరఫ



రాలో లోపాలను నియంత్రించడం లక్ష్యంగా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఆ మేరకు అధికారులు వారి వారి విధులను యు ద్ధ ప్రాతిపదికన చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తోందని చెప్పారు. అయినా సరే మరింతగా సాధారణ పరిస్థితులు ఏర్పడే వ రకు అప్రమత్తంగా ఉంటామని పేర్కొన్నారు. ప్రజలెవరికీ ఆందోళన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మేయర్ కావటి మనోహర్నాయుడు మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, కమిషనర్ కీర్తి చేకూరి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి అన్ని విధాల సహాయసహకారాలు



(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి ఎంపీ కేశినేని నాని, జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అధికారులతో కలిసి బుధవారం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు కొత్త జిల్లా లను ఏర్పాటు చేయడం జరిగిందని.. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమల య్యేలా చేయడంలో కీలకమై కలెక్టరేట్లో వివిధ అభి వృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ఇటీవల ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ. 8 లక్షలతో ఏర్పాటుచేసిన ఎంపీల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడు కొత్తగా సమావేశ మందిరం, రికార్డు రూంల నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డిల్లీరావు మం చి సమన్వయంతో వ్యవహరిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారని.. ఆయన నేతృ త్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని కోరు కుంటున్నట్లు తెలి పారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతా ల్లో దాదాపు 270 గ్రా మాలకు మంచినీటిని అందించేందుకు ట్యాం కర్లు ఏర్పాటు చేయడం వెనుక కలెక్టర్ కృషి ఉందన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఎంపీ కేశినేని నాని ఎంపీల్యాడ్స్ నిధులతో కలెక్టరేట్లో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ కేశినేని నాని సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తూ నిధులు మంజూరు చేసినట్లు వెల్లడిం చారు. కలెక్టరేట్లో నూతన సమావేశ మందిరం, రికార్డు రూంల పనులను త్వరితగతిన పూర్తిచేయ నున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎ.వెంకటేశ్వరరావు, సీపీవో వై.శ్రీలత, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, పంచాయతీరాజ్ రాజ్ ఈఈ శివరామకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూనివర్సల్ యోగా సెంటర్ ప్రారంభోత్సవం

**నందిగామ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎన్.టి.ఆర్. రోడ్లోని రావూ రి కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ యోగా సెంటర్ను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రారం భించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లా డుతూ నేటి యాంత్రిక జీవన విధానంలో మానసిక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యో గా ఎంతో మేలు చేస్తుందని.. ప్రతిరోజు యోగా చేయటం ద్వారా దీర్ఘకాలిక వ్యా ధులు నయం కావడంతో పాటు.. శరీరం లో నూతన ఉత్తేజాన్ని.. మానసికంగా సృజ నాత్మక శక్తిని పెంచుతుందన్నారు. పాఠశా లకు వెళ్లే విద్యార్థుల దగ్గర నుంచి.. వయో వృద్ధుల వరకు యోగ ఎంతో ఉపయుక్త మ న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బయోగ్యాస్ ప్లాంట్, గోల్డ్ క్లస్టర్లతో సుస్థిర ఉపాధి, ఆదాయం

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండి శివశక్తి పుణ్యశీల, పరిశ్రమల శాఖ అధికారులు, రిలయన్స్, విశ్వరూప గోల్డ్ స్మిత్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి రిలయన్స్ బయో ఎనర్జీ–సీబీజీ ప్లాంట్ శంకుస్థాపన, జగ్గయ్యపేట గోల్డ్ క్లస్టర్ తొలి దశ ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీ రావు మాట్లాడుతూ రిలయన్స్ బయో ఎనర్జీ–కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంటు ద్వారా వ్యవసాయ వ్యర్థాల నుంచి బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి జరుగుతుందని.. దీంతో రైతులకు మేలు జరగడమే కాకుండా ప్రత్య క్షంగా, పరోక్షంగా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరిం చారు. గోల్డ్ క్లస్టర్ ద్వారా స్వర్ణకారులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని.. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సరికొత్త డిజైన్లలో ఆభరణాల తయారీకి వీలవుతుందన్నారు. కామన్ ఫెసిలిటీ కేంద్రంలో మౌల్డింగ్ సెంటర్, టెస్టింగ్ కమ్ 3డీ లేజర్ హాల్మార్కింగ్ సెంటర్ వంటివి ఉంటాయన్నారు. ఆధునిక యంత్ర సామగ్రి, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండటం వల్ల పెద్ద సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకునేందుకు వీలవుతుం దన్నారు. గోల్డ్ క్లస్టర్తో జగ్గయ్యపేట నియోజకవర్గంలో 800 వరకు సూక్ష్మ, చిన్న యూనిట్లకు లబ్ధి చేకూరుతుందని.. ప్రత్యక్షంగా, పరోక్షంగా అదనంగా



1,365 మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర ప్రభు త్వాల సహకారంతో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాన్ని అమలుచేస్తోందని కలెక్టర్ డిల్లీరావు వివరించారు. కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ మేనేజర్ వి.శ్రీచర ణ్, అసిస్టెంట్ మేనేజర్లు సీహెచ్ వెంకటేష్, చిట్టిబాబుబీ విశ్వరూప గోల్డ్ స్మిత్ ఫౌండేషన్ డైరెక్టర్లు ఎం.రామకృష్ణ, టి.నాగరాజు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన బ్రిటిష్ కౌన్సిల్ ఆఫ్ లైబ్రరీస్ చెన్నై వారు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంను చెన్నైలోని బ్రిటిష్ కౌన్సిల్‌కు చెందిన లైబ్రరీస్ డైరెక్టర్ టి.విజయలక్ష్మి, విభాగాధిపతి మేఘా కక్కర్‌తో కలిసి గ్రంథాలయాలు, పాఠశాలలను సందర్శించారు. ఇందులో భాగంగా ఠాగూర్ గ్రంథాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు యం.ఆర్. ప్రసన్న కుమార్, డిప్యూటీ డైరెక్టర్ పీర్ అహ్మద్, ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు జీను మహేష్, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పురమల్లి జమల పూర్ణమ్మ, కార్యదర్శి యం.వి.డి.టి. నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు వారు, పరిషత్ సభ్యులు మహేష్ ఠాగూర్ గ్రంథాలయం లోని ప్రతీ విభాగాన్ని చూపించి, బ్రిటిష్ కౌన్సిల్ వారికి వివరించారు. బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ టి.విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ ఠాగూర్ గ్రంథాలయం చాలా బాగున్నది అని పేర్కొన్నారు. పత్రికల విభాగం, పాత పత్రికల విభాగం, రిఫరెన్స్ విభాగం, ఇంటర్నెట్ విభాగం, స్టడీ లాబ్ మొదలగు అన్నీ విభాగాలను పరిశీలించి గ్రంథాలయ నిర్వహణను మెచ్చుకున్నారు. గ్రంథాలయాలు ఎంతో మంది పేద విద్యార్థులకు బాసటగా ఉన్నాయని తెలిపారు. పౌర గ్రంథాలయాలను డిజిటైలైజేసన్ చేయటంతో పాటు, ఉచిత సాఫ్ట్ వేర్ పాలసీ పై పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు వారితో చర్చించారు. అలాగే పటమట బాలుర పాఠశాల ను సందర్శించారు. పాఠశాల లో సౌకర్యాలు నాడు - నేడు, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులకు టాబ్స్ మొదలగు వాటినీ బాగున్నాయి అని కొనియాడారు. బ్రిటిష్ కౌన్సిల్ సభ్యులకు విజయవాడలోని ఇంద్రకీలాద్రి అమ్మవారి గుడిని కూడా చూపించి అమ్మవారి దర్శనం చేయించినారు. గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కోసం పోరాటం

**గన్నవరం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు సాంబశివరావు, విద్యాసాగర్, వరప్రసాద్ పిలుపునిచ్చారు. జేఏసీ పిలుపులో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. రెవెన్యూ కార్యాలయం ఎదుట సాయంత్రం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యోగులు తమ సొంత డబ్బును సబ్స్క్రిప్షన్ గా కడుతూ పి.యస్, ఏవి జి యల్ ఐ లౌన్స్, పార్ట్ ఫైనల్స్ దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయన్నారు. సరెండర్ లైవ్ ఎన్కాష్మెంట్, మెడికల్ రీయంబర్స్మెంట్,11వ పి.ఆర్పి, డి. ఏ బకాయిలు, ఉద్యోగుల టి.ఏ, డి.ఏ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయన్నారు. తక్షణమే ఇరవై ఐదు వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని అనేక సార్లు ప్రాతినిధ్యంలు, ఏపి సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లినప్పటికి ఫలితాలు లేవు అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయంలోనూ నేటికి ఒక స్పష్టత రాలేదనీ ఉద్యోగ నియామకాల్లో ఎన్ఎంఆర్, పార్ట్ టైం, ఫుల్ టైం ఔట్సోర్సింగ్, ఎం టి ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులుగా నియామకమైన వారందరిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. డిపార్ట్మెంట్ ల బారీగా వున్న సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ్ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం విడతల వారీగా పోరాటం సాగుతుందన్నారు. అనంతరం రెవెన్యూ అధికారి అనురాధకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నవ భారతి, శివ ప్రసాద్, వెలివెల వంశీ, రవి, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య విద్యార్థులను అభినందించిన సౌమ్య



**నందిగామ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన చైతన్య కాలేజ్ ఏసి క్యాంపస్ విద్యా కుసుమాలను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందించారు.వీశం శివ లక్ష్మి (99.75) చంద్ర మనోజ్ఞ (98.49) మడిపల్లి దుర్గా సాయి కార్తీక్ (98.48) నల్లని హర్షవర్ధన్ బాలు (98.01) సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులను కాలేజీ యాజమాన్యం అమరనేని మనోజ్,సింధూర, కార్తీక్, శాంతి ప్రత్యూషాలతో కలసి అభినందించి కాలేజీ యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన క్రైస్తవ విశ్వాసుల శ్రమదినాలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** క్రైస్తవ విశ్వాసులు భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఉపవాస దీక్షలు గుడివాడ ఏలూరు రోడ్డులోని మౌంట్ కార్మిల్ మాత (ఆర్సీఎం) చర్చ్ లో అత్యంత భక్తి శ్రద్ధలతో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ గుజ్జుల మైఖేల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి విశ్వాసులకు దీక్ష వస్త్రాలు, జపమాల ధరింపచేశారు. 40 రోజుల శ్రమదినాల కాలంలో క్రైస్తవ విశ్వాసులు పాటించాల్సిన నియమ నిబంధనలను ఫాదర్ మైకెల్ వివరించారు. పవిత్ర శ్రమల కాలంలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహిస్తూ, విరివిగా దానధర్మాలు చేస్తూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని ఫాదర్ మైఖేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జాన్ హరీష్, సిస్టర్లు, మరియదళ సభ్యులు, చర్చ్ పెద్దలు, పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## పక్షవాత బాధితునికి శ్యామ్ కిషోర్ సాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి శ్రీరామ వేల్ఫేర్ సోసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అవనిగడ్డ పంచాయితీలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వ్యాపారి సుబ్బారావు పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితులతో పూట గడవని దీనావ్యవస్థలో ఉన్న సుబ్బారావు కుటుంబ సభ్యులను బుధవారం శ్యామ్ కిషోర్ నాయుడు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి వైద్యం గురించి ఆరా తీసి 5 వేల రూపాయలను సాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యులు కాశీం సాహేబ్, తోట నరసింహానాయుడు, సైకం శ్రీనివాసరావు, మోపిదేవి కోటేశ్వరరావు, సి.హెచ్ గంగాభవాని, సాయి ఫణీంద్ర, గంగా పలువురు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ విద్యాలయంలో ఘనంగా అక్షరాభ్యాసం





**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** స్థానిక రామా నాయుడు పేటలోని శ్రీ బాలాజీ విద్యాల యంలో శ్రీ పంచమి సందర్భంగా ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సరస్వతీ దేవికి ప్రేతికరమన రోజు శ్రీ పంచమి అని ఆమె దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అక్షరాభాస్యం గావించబడిన చిన్నారులు చదు వుల్లో అగ్రగామిగా నిలుస్తారని పోతుకూచి ఆంజనేయకుమార్ అన్నారు. శ్రీబా లాజీ విద్యాలయము ప్రిన్సిపాల్ కొమరగిరి చంద్రశేఖర్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళమా తలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి సెన్సోడైన్ కంప్లీట్ ప్రొటెక్షన్ ప్లస్ మౌత్‌వాష్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** హౌస్ ఆఫ్ హాలియన్ నుంచి ప్రముఖ ఓరల్ కేర్ బ్రాండ్ సెన్సోడైన్ తన తాజా ఆవిష్కరణ సెన్సోడైన్ కంప్లీట్ ప్రొటెక్షన్ ప్లస్ మౌత్‌వాష్‌ను వినియోగదారులకు పరిచయం చేస్తోంది. సెన్సిటివిటీ దంతాలు ఉన్న వ్యక్తుల కోసం రూపొందించిన టూత్‌పేస్ట్, బ్రష్‌ల శ్రేణిలో, కొత్త మౌత్‌వాష్ పరిచయం చేయడం సెన్సోడైన్ విశ్వసనీయ సైన్స్‌ను, సరికొత్త, ఉత్తేజకరమైన ఫార్మాట్‌లో అందిస్తుంది. మౌత్ వాష్ రోజువారీ బ్రషింగ్ రొటీన్‌ను పూర్తి చేసేందుకు రూపొందించగా, నోటి సంరక్షణకు అదనపు రక్షణ పొరను జోడిస్తుంది. ఆల్కహాల్ లేని ఫార్ములేషన్‌తో, ఇది దంతాల సున్నితత్వం, ఎనామెల్ పొర పాడు కాకుండా, బలమైన దంతాలను కాపాడేలా రక్షణను అందిస్తుంది. దీనిలోని ఫ్లోరైడ్ కావిటీస్‌తో పోరాడటానికి సహాయపడుతుంది. రిఫ్రెష్ కూల్ పుదీనా రుచి ఎటువంటి బర్నింగ్ సెన్సేషన్ లేకుండా తాజాదనాన్ని అందిస్తుంది.

## బ్రిటిష్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గ్రేట్ స్కాలర్‌షిప్‌లు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బ్రిటీష్ కౌన్సిల్ అనేది యూకేలో విద్యావకాశాలు, సాంస్కృతిక సంబంధాల కోసం ఉన్న అంతర్జాతీయ సంస్థ. ఇది యూకే ప్రభుత్వ భాగస్వామ్యంతో గ్రేట్ స్కాలర్‌షిప్‌లను 2024 ప్రకటించింది. భారత్‌లోని విద్యార్థులకు ఈ గ్రేట్ స్కాలర్‌షిప్‌లు 2024 నుంచి యూకేలో వివిధ అధ్యయన రంగాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ అధ్యయనాలను చేపట్టే అవకాశాన్ని కల్పించనుంది. యూకేలోని 25 విశ్వవిద్యాలయాలు ఈ సంవత్సరం స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ విద్యార్థులకు 26 పోస్ట్ గ్రాడ్యుయేట్ గ్రేట్ స్కాలర్‌షిప్‌లు కలవు. అందులో ఫైనాన్స్, మార్కెటింగ్, బిజినెస్, సైకాలజీ డిజైన్, హ్యూమానిటీస్, డ్యాన్స్ తదితర ఉన్నాయి. ప్రతి స్కాలర్‌షిప్ కనీసం పది వేల పౌండ్లు కలదు. ఇది యూకేలో 2024-25 విద్యా సంవత్సరానికి ఒక సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు కోసం ట్యూషన్ ఫీజు కింద చెల్లించనున్నారు. గ్రేట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2024లో న్యాయ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో భారతీయ విద్యార్థులకు న్యాయం, న్యాయ అధ్యయనాల కోసం రెండు స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తుంది.

## శ్రీ పంచమి నాడు సరస్వతి పూజలు



**నందిగామ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** సరస్వతి అమ్మవారి జన్మదినం అయిన శ్రీ పంచమి పర్వదినం సందర్భంగా నందిగామ మునేటి తీర మున పల్లగిరి గట్టుపై త్రిశక్తి నిలయంలో వేంచేసియున్న శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయంలో బుధవారం ప్రత్యేకంగా సరస్వతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము 20 మంది పిల్లలకు అక్షరాభ్యాస పూజా కార్యక్రమాలు అర్చకులు యనమదల రాజేష్ శర్మ సామూహికంగా నిర్వహించినారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పెన్నుల పంపిణీ, సామూహిక సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. పరిసర గ్రామాల లోని భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం తీర్థప్రాసాద వినియోగం జరిగింది.

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దర్నా నిర్వహించి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎం.ఆర్.ఓ ఎం సునీల్ కుమార్‌కు అందచేశారు. రాష్ట్ర జె.ఎ.సి పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాలు నల్లరిబ్బనులు ధరించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేస్తూ నిరసన తెలియచేశారు. బకాయిలు, డిఎ ఎరియర్స్, సరౌండర్ లీవ్స్, పి.ఎ.ఐ.ఆర్, ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఈ నెల 14 నుండి 27 వ తేది వరకు పలు విధాలుగా నిరసనలు తెలియచేయడం జరుగుతుందని ప్రభుత్వం దిగి రాకపోతే నిరావదిక దీక్షలు కొనసాగుతాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు అబ్దుల్ హాజీజ్, సురేష్, రేపల్లె అనురాధ, పద్మలతో పాటు పెద్ద ఎత్తున నేతలు పాల్గోని నిరసన తెలియచేసి పలు డిమాండ్‌లతో కూడి వినతి పత్రాన్ని ఎం.ఆర్.ఓ కి అందచేశారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన నగర మేయర్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత మెడికల్ క్యాంప్‌ను మచిలీపట్నం నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ప్రారంభించారు. మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్, 40వ డివిజన్‌లో నిర్వహించిన రెండో విడత 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్యాధికారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆమె పలురకాల వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మడపాటి విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా, 18వ డివిజన్ కార్పొరేటర్ మేకల సుబ్బన్న, 9డివిజన్ కార్పొరేటర్ రసం శెట్టి వాణిశ్రీ, 40వ డివిజన్ ఇంచార్జ్ రంగా, కార్పొరేటర్లు మిరియాల బసవపూర్ణమ్మ, మరీదు రటలమ్మ, కో ఆప్షన్ సభ్యులు మట్టా తులసమ్మ, రవి, 38వ డివిజన్ ఇంచార్జ్ గుప్తా, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, వైద్య అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలు ఏవి ?



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు ప్రభుత్వం సరైన సౌకర్యాలు కల్పించడం లేదని మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో బుధవారం జగనన్న కాలనీలను శేషుబాబు ఆధ్వర్యంలో మోదుమూడి గ్రామ పార్టీ అధ్యక్షులు బచ్చు నారాయణతో కలిసి పరిశీలించి మాట్లాడారు. లబ్ధిదారులకు స్థలాలు అయితే ఇచ్చారు కానీ త్వరిత గతిన గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఏ విధమైన మౌళిక వసతులు కల్పించడం లేదని, గృహ లబ్ధిదారులతో కలిసి జనసేన పార్టీ తరుపున న్యాయపోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కమ్మిలి సాయి, బచ్చు ప్రశాంత్, జనసైనికులు కోసూరు అవినాష్, రెపల్లె రోహిత్, పప్పుశెట్టి శ్రీను, నలిగిలి రాజేష్, ఉద్దండి అంజి, మోహన్, రేపల్లె లక్ష్మణ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సర్వ విద్యా ప్రదాయిని సరస్వతి

**వసంతపంచమి సందర్భంగా సరస్వతి పూజ, సామూహిక అక్షరాభ్యాసం : ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి**






**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో వసంతపంచమి సందర్భంగా సరస్వతి పూజ, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ అన్ని విద్యలకు అధినాయిక సరస్వతిదేవి. సర అంటే కాంతి, కాంతి నిచ్చేది సరస్వతి దేవి. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి, విజ్ఞాన కాంతి కిరణ పుంజాన్ని వెదజల్లే దేవత, వ్యాస, వాల్మీకాది గొప్ప ఋషులు తల్లి అనుగ్రహంతో వేద విభజన చేయడం, పురాణాలు, గ్రంథాలు, కావ్యాలు రచించారన్నారు. అంత గొప్ప తల్లి సరస్వతి కటాక్షం కోసం యావత్ భారత దేశంలో విశేష పూజలు జరుపుకుంటారు. చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తారు. భావి తరాలకు జ్ఞాన సంపత్తిని అందించడమే ప్రధాన ఉద్దేశ సర్వ విద్యలకు ఆధారం వాగ్దావి, సంగీత నృత్య సాహిత్యాలకు మూలం నృత్యకేళీ విలాసి అని స్తుతిస్తారు. సరస్వతి దేవిని ఆరాధించడం వల్ల వాక్శుద్ధి, మేధస్సు, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ, శక్తుల స్వరూపమే శారదాదేవిగా ఆరాధిస్తారు. వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారు.

ఆ తల్లి చల్లని చూపులతో అపారమైన విజ్ఞాన రాశులుగా అభివృద్ధి చెందుతారని ప్రతీతి అని వసంత పంచమి ప్రాధాన్యాన్ని వివరించారు. సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం.యం మురళి కృష్ణ, ఆర్ఐ రాజేష్ బాబు, అకడమిక్ డీన్, ఆర్‌రవి, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితర ముఖ్యులు పాల్గొని అక్షరాభ్యాసం చేసి విద్యార్ధులను ఆశీర్వదించారు.

## సుధాకర్స్ ఐడియల్ హై స్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసం







**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** వసంతపంచమిని పురస్కరించుకొని స్థానిక సుధాకర్స్ ఐడియల్ హై స్కూల్ లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో పండితుల మంత్రోచ్చరణాల మధ్య తల్లి దండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జ్ఞానం, వాక్కు, విద్య మొదలైన శక్తులే సరస్వతీ మాత అన్నారు. విద్యనభ్యసించే ప్రతి ఒక్కరికి అక్షరాభ్యాస కార్యక్రమం ఎంతో ముఖ్యమన్నారు. చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించుకోవడం శుభ సూచకమన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరిపినప్పటికీ దేశ సంస్కృతి, సం ప్రదాయాలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. అంతకుముందు చిన్నారుల తల్లితండ్రులు హోమది క్రతువులో పాల్గొని అమ్మవారిని ఆరాధించారు. ఈ సామూహిక అక్షరాభ్యాసంలో స్కూల్ ఉపాధ్యాయినులు కనక లక్ష్మి, శ్రీదేవి, సంధ్య, భారతి, గంగ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఆందోళన ఉధృతం చేస్తాం

**ఉద్యోగులు 'సంఘ' టితమై డిమాండ్లను సాధిస్తాం : ఎన్టీఆర్ జిల్లా జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్**



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు సాధించేంతవరకు ఉద్యోగుల శాంతియుత ఆందోళన కొనసాగుతుందని డిమాండ్ల సాధనకు ఉద్యోగులు మరో సారి సంఘటితం కానున్నారని జిల్లా జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిరసనలో భాగంగా జిల్లా ఐ.కా.సా బృందం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి నాగలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేసి జిల్లా రెవెన్యూ అధికారి వి.శ్రీనివాసరావు ను నిరసన కార్యక్రమం గురించి వివరించారు అనంతరం మీడియా ప్రతి నిధులతో విద్యా సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలకు పిలిచిన ప్రతిసారి కేవలం మాటలే తప్ప ఒక్క సమస్యను కూడా సంపూర్ణంగా పరిష్కరించలేదన్నారు. తాజాగా మంత్రుల బృందంతో జరిగిన సమావేశంలో కూడా బృందంలోని మంత్రులు కొత్త వాయిదాలు కోరారే గాని పాత వాయిదాల గురించి ప్రస్తావన లేకుండా మాట్లాడటం వల్ల ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్ర జేఏసీ ప్రకటించిన ఆందోళన కార్యక్రమాల్లో ఉద్యోగులందరూ పాల్గొంటున్నారన్నారు. తామ ప్రభుత్వం వద్ద దాచుకున్న డబ్బులకు కూడా గ్యారెంటీ లేకుండా పోయిందని అన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇటువంటి పరిస్థితి తలెత్తలేదని పేర్కొన్నారు. ఉద్యోగులతో పాటు పెన్షనర్లను కూడా ఈ ప్రభుత్వం తీవ్రమైన మానసిక ఆవేదనకు గురిచేస్తోందన్నారు. మూడు దశాబ్దాల పాటు ప్రభుత్వ సేవలకు అంకితమైన ఉద్యోగి తన విశ్రాంత జీవితాన్ని ఆనందంగా గడిపే హక్కును ఈ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్.ఎం ఆర్, రోజువారి పద్ధతిలో పనిచేస్తున్న మధ్యతరగతి వర్గానికి చెందిన ప్రతి ఉద్యోగికి ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు ఉన్నాయన్నారు. 12వ పీ ఆర్ సి కమిషన్ వేసినప్పటికీ నేటికీ ఏ మాత్రం ప్రగతి లేదు. సంఘాలతో చర్చించి, జిల్లాల పర్యటనలు, ఉద్యోగుల నుండి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ను సమర్పించేందుకు చాలా గడువు కావాల్సి ఉంటుందన్నారు. 01.07.2023 నుండి 12వ పి ఆర్ సి అమలు కావలసి ఉందన్నారు. కానీ ఇప్పటివరకు పిఆర్సి కమిషన్ పూర్తిస్థాయిలో కార్యాచరణ ప్రకటించకపోవడం విచారకరమన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు హెచ్చు స్థాయిలో పెరుగుతున్నాయన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణమే మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30% ప్రకటించాలన్నారు. ఆర్టీసీ సంస్థ ప్రభుత్వంలో విలీనం అయిన తరువాత అనేక సమస్యలు ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉన్నాయని గుర్తు చేశారు. తక్షణమే ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ నెలలు గడుస్తున్న ఒక్కరికి రావడం లేదన్నారు. ఉద్యోగులు తమ సొంత డబ్బును చందాగా కడుతూ పి.యఫ్, ఏపి జి యల్ ఐ లోన్స్, పార్ట్ ఫైనల్స్ దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని, సరెండర్ లీవ్ ఎన్క్యాష్మెంట్, మెడికల్ రీయింబర్స్మెంట్, వంటి అత్యవసర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. గురువారం నాటి ఆందోళనలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జిల్లా లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో ఉద్యోగులు పెద్ద యెత్తున నల్ల బాడ్జీలు ధరించి విధులకు హాజరైర్యారని తాలూకా కేంద్రాలు నిరసన ప్రదర్శనలు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జేఏసీ కార్యదర్శి, ఎండి ఇక్బాల్, రాష్ట్ర జెఏసి నాయకులు హరినాథ్ బాబు, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకులు రవీంద్రబాబు, ఎస్ టి యు. నాయకులు కిషోర్, శ్రీనివాసరావు, పబ్లిక్ సెక్టార్ నాయకులు సాంబశివరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు సాయిరాం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు జానీభాష, ఉపాధ్యాయ సంఘ నాయకులు రెడ్డమ్మ, విజయవాడ నగర శాఖ నాయకులు శ్రీరామ్, సంపత్ కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జి. నారాయణరావు, విష్ణువర్ధన్ రావు తదితరులతో సహా పి. రమేష్, సతీష్ కుమార్, బీవీ రమణ, రాజబాబు, నజీర్, సిహెచ్ ప్రసాద్, మధుసూదన్ తదితరులతోపాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో పాటు మండల, తాలూకా స్థాయి నాయకులతో పాల్గొన్నారు.

# రెండు చోట్ల ఓట్ల నమోదు పై సజ్జల రామకృష్ణారెడ్డి సమాధానం చెప్పాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులకు మంగళగిరి నియోజకవర్గ మరియు పొన్నూరు నియోజకవర్గంలో రెండు చోట్ల ఒటర్ నమోదు జరిగినది ఇది తెలిసినా కూడా సజ్జల తెలియనట్లుగా నటిస్తున్నాడు రాష్ట్రంలో దొంగ ఓట్లు చేర్పించి అక్రమ మార్గంలో గెలవాలనుకుంటున్న వైకాపా సర్కారు ఈ విషయంపై సమాధానం చెప్పాలని రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుల్లెట్ సుశీల్రావు డిమాండ్ చేశారు బుధవారం పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు తెలుగుదేశం పార్టీ నాయకుల విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుల్లెద్దు సుశీలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దొంగ ఓట్లు చేర్పించి ఆ క్రమంలో తన భార్య కొడుకు కోడలు ఓట్లు కూడా రెండు నియోజకవర్గాలలో చేర్పించి వైసిపి పార్టీ క్రిమినల్ రాజకీయాలకు తెర లేపింది అని అన్నారు బిఎల్వోలు ఏఆర్ఓ వీఆర్వోతో పాటు ఇతర ఎన్నికల అధికారులను తమ చేతిలో పెట్టుకొని ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు వైసిపి సానుభూ తిపరుల ఓట్లను అలాగే ఉంచి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తీసివేస్తున్నారన్నారు సకల శాఖలు చూసుకునే సజ్జల ఫార్మ్ 7 పెట్టి ఒక చోట తమ ఓట్లను తీయించుకోవాలని తెలియదని అన్నారు రాష్ట్రంలో వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నటువంటి సజ్జల కుమారుడు భార్గవ్ రెడ్డి తెలుగు దేశం పై తప్పుడు ప్రచారాలను చేయటం కోసం పే టి యం వారికి డబ్బులు ఇచ్చి తెలుగుదేశంపై దుష్ప్రచారానికి తెర లేపారు అని అన్నారు పెదకాకాని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరావు మాట్లాడుతూ దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు దొంగ ఓట్లు చేర్పించే వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీపై అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు పొన్నూరు నియోజకవర్గ ఎస్ సి సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వైసీపీ పార్టీ పని అయిపోయిందని రాబోయే తెలుగుదేశం జనసేన కూటమి అధికారంలోకి రాబోతుందని ఇలాంటి దొంగ ఓట్లు చేర్పించిన అక్రమార్కులను జైలుకు పంపించే వరకు మా తెలుగుదేశం జనసేన ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు మండల ఎస్ సి అధ్యక్షులు కూచిపూడి రాజేష్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఓటమి భయంతో అనేకమైన అక్రమాలు పాల్పడుతున్నారని వాళ్ళు ఎన్ని వేషాలు వేసిన రాబోయేది తెలుగుదేశం జనసేన పార్టీ కూటమి అధికారం అని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు ఈ సమావేశంలో రాచపూడి మరియదాసు గొల్లపల్లి ఏసోబు కడియం ఈసోబు మోర్ల సురేష్ గొల్లపల్లి చిట్టిబాబు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు అండగా కాపు జాగృతి

తెనాలి,మేజర్ న్యూస్: రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కాపులకు రానున్న ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని అఖిలభారత కాపు జాగృతి జిల్లా అధ్యక్షురాలు కమ్మెల రజిని శ్రీనివాసరావుఅన్నారు. బుధవారం తెనాలిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాపులపై దాడులు, అక్రమ కేసులు బనాయించడం తగదన్నారు. కాపులను ఓటు బ్యాంక్గా గత ప్రభుత్వాలు వాడుకున్నాయని ఇకనుండి అయినా ఆ పద్ధతి మారాలి అన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఏ కాపు



బిడ్డకు కష్టం వచ్చినా కాపు జాగృతి అండగా ఉంటుందన్నారు రాష్ట్రంలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ,బీసి మైనార్టీ వర్గాలను కలుపుకొని వారికి తోడుగా ఉంటామన్నారు. రాజ్యాదికారం దిశగాకాపులు ముందుకుసాగలని అమె అన్నారు. ఈనెల 16వ తేదీన విజయవాడలో జరిగే కాపు ప్రతినిధుల సభకు జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిరాటి శ్రీలక్ష్మి, చందు కనకమహ లక్ష్మి,ఇక్కుర్తి నీలిమ, దాసరి సరోజ, కమ్మెల నాగదివ్యతదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గోరంట్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు గోరంట్ల గ్రామ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం పుర్ణాహు తి, ధ్వజావరోహణము, అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్, రాష్ట్ర దేవాదాయ శాఖ సలహా దారుడు జ్వాలా పురం శ్రీకాంత్లు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ గోరంట్ల గ్రామం లో దేవాలయాల అభివృద్ధికి యర్రంశెట్టి వేణుగోపాల్ విశేషంగా కృషి చేస్తున్నారని, ఆయన బాటలో గ్రామస్తులు , యువత నడుస్తూ గ్రామ అభివృద్ధికి బాటలు వేయటం ఎంతో గొప్ప విషయ మన్నారు. యర్రంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని, పాడి పంటలు సురక్షితంగా ఉంటూ, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక ప్రాంతంగా గోరంట్ల గ్రామం విరాజిల్లుతోందని, భవిష్యత్ లో మరింత అభివృద్ధి పథంలో గోరంట్ల గ్రామం నడవాలని స్వామి వారిని కోరినట్లు వేణుగోపాల్ వెల్లడించారు. 20,000 మందికి పైగా భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని వేణుగోపాల్ తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత అరుణాచల మాణిక్యవేల్, కంచర్ల ఆంజనేయులు, గొడుగులూరి సుబ్బారావు, యనుమళ్ళ నాగేశ్వరరావు, కోలా వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి సురేష్ , యర్రంశెట్టి విజయ్, చిక్కం శ్రీనివాసరావు, బేతంశెట్టి వెంకటేశ్వర్లు, సాయి కోటేశ్వరరావు, తాళ్ళ శ్రీనివాస్, మాదినేని శ్రీనివాస్, యద్ద శ్రీనివాసు, ఆంజనేయులు, బాలాజీ, జల్లేపిల్లి నారాయణ, సంగం శ్రీనివాసరెడ్డి, తోట రంగారావు, గుడి సతీష్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గుంటూరు టీడీపీ ఇంచార్జి మొహమ్మద్ నసీర్ జన్మదిన వేడుకలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం, మరియు గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంతో పాటు పలు డివిజన్ లలో ఇంచార్జి మొహమ్మద్ నసీర్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు దాసరి రాధా మాస్టర్ , కార్పొరేటర్లు యల్లవుల అశోక్,ముప్పవరపు భారతి,పోతురాజు సమత, గాలి సతీష్ బాబు, మహం కాళీ నరసింహ రావు, విజయలక్ష్మి, యర్రగొపు నాగేశ్వరావు, కిరణ్, మల్లెంపూడి శ్రీనివాస్, సురే శ్రీను, శ్రీను నాయాక్, మురళి, పద్మావతి, గోళ్ళ ప్రభాకర్, ఏడుకొండలు, సలీమ్, అరవపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు



# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



పెదకాకాని మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనలు అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పొన్నూరు మాజీ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ రాధా గోవింద దేవుల వారి 18 వ వార్షికోత్సవము రథోత్సవం కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమాలు అనంతరం పూజారులు నరేంద్ర కుమార్ కు ఆలయ మర్యాదలతో స్వామివారి శేష వస్త్రాలను బహుకరించారు ఈ కార్యక్రమంలో నంబూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జయరామిరెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివిఐటి అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం



పెదకాకాని మేజర్ న్యూస్ : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలోని సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగానికి చెందిన కామరసు. లలిత వేస్ట్ వాటర్ ట్రీట్ మెంట్ పై చేసిన పరిశోధనలకుగాను విజ్ఞాన్ (డీమ్డ్ టు బీ) విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల ఛైర్మన్ శ్రీ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. వివిఐటి కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కామరసు. లలిత " సింథసిస్ అండ్ ఇవాల్యుయేషన్ అఫ్ జీ.సి. ఎన్– ఎన్యోన్స్ బైమెటాలిక్ అక్సాడ్స్ ఫర్ ఎఫిషియన్ట్ ఫోటో కెటాలిటిక్ డిగ్రేడేషన్ అఫ్ మెథిలిన్ బ్లూ అండ్ డైక్లోఫెనాక్ ఇన్ వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్" అంశంపై పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ నన్నపనేని, సత్యశ్రీ పర్యవేక్షణలో అందించడం ద్వారా ఈ డాక్టరేట్ పొందినట్లుగా తెలిపారు. అనంతరం కామరసు. లలిత ను ఛైర్మన్ శ్రీ వాసి రెడ్డి విద్యాసాగర్, వైస్చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డా వై. మల్లికార్జున రెడ్డి, డీన్అకడమిక్ డా కె.గిరిబాబు, డీన్ ఫ్రెష్మన్ డా ఎమ్. రఘురామ్, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డా.ఎం జె. విజయకృష్ణ అభినందించారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య 103వ జయంతి కార్యక్రమం



పెదకాకాని మేజర్ న్యూస్ : శాఖా గ్రంథాలయం పెదకాకాని గ్రంథాలయాధికారి వేముల. విజయ్ కుమార్ ఆద్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దామోద రం సంజీవయ్య 103వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఎస్ ప్రదానోపాధ్యాయులు కె ఆనందరావు హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి తొలి దళిత ముఖ్య మంత్రి సంయుక్త మద్రాస్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం లో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించారన్నారు రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా అవటం కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి .కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా . ఆయనేనన్నారు 38 సంవత్సరాల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందన్నారు పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయటం భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాత్మక కార్యక్రమాలు ఆయన హయంలో చేపట్టారన్నారు . దేశంలోనే మొట్టమొదటిసారిగా వృధాప్య పింఛన్ పథకం మన రాష్ట్రం నుండి మొదలుపెట్టినది దామోదర సంజీవయ్య అన్నారు పలు సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేసిన ఘనత ఆయనదే అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రభావతి విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమక్షంలో తెదేపా నేత నసీర్ బర్తడే వేడుకలు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో, గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ గారి పుట్టినరోజు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి , తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103 వ జయంతి సందర్భంగా ఉదయం కలక్టరేట్ లోని వీసీ హాల్ లో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులని, 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దిపాడులో ఒక దళిత కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన రాష్ట్ర మంత్రిగా, అంధ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలు అందించారన్నారు. సమాజానికి వెనుకబడిన వర్గాలకు ఎంతో సేవ చేశారని , ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలన్నారు. ఆయన జీవితం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా , డీడీ సాంఘీక సంక్షేమ శాఖ మధుసూధన రావు , రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని దానికోసం నాయి బ్రాహ్మణులు సంఘటితంగా కలిసి ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాజకీయ శిక్షణ తరగతులలో పలువురు పాల్గొని ప్రసంగించారు. నాయి బ్రాహ్మణులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకోవడం మినహా రాజకీయంగా చైతన్యవంతులుగా ఎదిగేందుకు పార్టీల సహకారం కొరవడినదని సంఘీయు లందరూ సంఘ పరంగా ఎదిగేందుకు కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. శిక్షణా తరగతులకు ముందుగా భారతరత్న బిరుదు ను పొందిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూర్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారు .తదనంతరం నాయి బ్రాహ్మణ వృత్తి నుండి చైతన్యవంతులైన ఆనాటి తరం నాయకులను స్మరించుకుంటూ ఆ బాటలో నడిచేందుకు నాయకులను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయంగా ముందుకు వెళ్లాలని సంఘ నేతలు ప్రసంగించారు .ఈ సమావేశంలో డి .సూరిబాబు ,శ్రీనివాసరావు జి .ఉమామహేశ్వరరావు , పి.సత్య కృష్ణ ,శివరామకృష్ణ శివ, గోపి, ఏ. సుబ్బారావు ప్రకాష్, సతీష్ ,ప్రసాద్, బాజీ బాబు ,ఏడుకొండలు తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సంకల్పంతో లక్ష్యాన్ని సాదించండి : లేళ్ళ అప్పిరెడ్డి పిలుపు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : "సంకల్పం ఉంటే సాధించలేనిది లేదు.. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చెప్పినట్లు ఉన్నతమైన కలలు కనండి.. వాటిని సాకారం చేసుకునేందుకు అరుణిమా సిన్హా వంటి పట్టుదలతో అనుకున్నది సాదించేవారిని స్ఫూర్తిగా తీసుకుని లక్ష్య సాధనలో ముందుకు సాగండి.." అని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహాన్ని స్థానిక పెద్దలు, పలువురు విద్యా ప్రముఖులతో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అక్కడే నూతనంగా నిర్మించిన శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి కళావేదిక, వాటర్ ప్లాంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వి.సరోజిని అధ్యక్షతన జరిగిన సభలో లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ప్రార్థించే పెదవుల కన్నా సాయంచేసే చేతులు మిన్న అని వ్యాఖ్యానించారు. ఈ ఆర్యోక్తితో పాటు జగనన్న నాడు-నేడు కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వచ్చిన అనేక మంది గ్రామ పెద్దల సహాయ సహకారాలతో పాఠశాలను అన్ని వసతులతో ఆధునీకరించినట్లు ఆయన వెల్లడించారు. పాఠశాలతో పాటు అనేక ప్రగతి పనులతో గ్రామ రూపురేఖలే సమూలంగా మారిపోయినట్లు చెప్పారు. చెరువు ఆధునీకరణ, దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, దానికి ఇరువైపులా ప్రగతికి మెట్లు అయిన పచ్చని చెట్లు, హరితవనం, ప్లే జోన్, బాస్కెట్ బాల్ కోర్టు తదితరాల ఏర్పాటుతో పాటు స్మశానవాటికను సైతం సుందర ఉద్యానవనంలా తీర్చిదిద్దినట్లు ఆయన వివరించారు. ఇంతే కాక ఇంకా అనేక అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. పాఠశాలకు అనుసంధానంగా క్రికెట్ కోచింగ్ సెంటర్ కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు.

అత్యాధునిక వసతులు అందుబాటులోకి తేవడం గ్రామీణ ప్రాంత విద్యార్థులను సైతం పోటీ పరీక్షలకు పోటీ పడే స్థాయిలో తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ఉన్న ఇంటర్ వరకే కాక మీరంతా ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడేంత వరకు చేదోడు వాదోడుగా నిలుస్తామని విద్యార్థులకు చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తాము అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకుని మీ జీవితాల్లో మార్పు వచ్చే విధంగా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పట్టుదలతో ముందుకు సాగితే మనం అనుకున్నది ఖచ్చితంగా సాధించుకోగలం అనేందుకు తానే ప్రత్యక్ష నిదర్శనంగా ఆయన ఉదహరించారు. మీ ఉన్నతి కోసం తనతో సహా ముందుకొచ్చిన అనేక మందికి అత్యుత్తమ ఫలితాల సాధన ద్వారానే కృతజ్ఞతలు తెలపాలని లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి కంకణం కట్టుకున్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. అందరూ విద్యావంతులైతేనే రాష్ట్రంలో పేదరికం పూర్తిగా సమసిపోతుందన్న సంపూర్ణ విశ్వాసంతో అనేక విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టి, అందరికీ నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను ఉచితంగా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దీనికి వ్యతిరేకంగా పెత్తందారీ పోకడలు గల ప్రతిపక్షాల నుంచి గట్టి ప్రతిఘటన ఎదురౌతున్నప్పటికీ ఏమాత్రం రాజీ పడక మొత్తం విద్యా వ్యవస్థలోనే అనేక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. దీన్ని అందరూ గమనించాలనీ.. ఆలోచన చేయాలనీ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు అండగా నిలవాలని లేళ్ళ అప్పిరెడ్డి కోరారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ, అంకిరెడ్డిపాలెం గ్రామాభివృద్ధికి కంకణం కట్టుకున్న ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు. మంచి తలంపుతో ఆయన ముందుకు సాగిన ఫలితంగానే నేడు అంకిరెడ్డిపాలెం ప్రగతిపథంలో పరుగులు తీస్తున్నట్లు చెప్పారు. అప్పిరెడ్డిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని కోరారు. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన అందరినీ లేళ్ళ అప్పిరెడ్డి స్వయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్యామల వెంకట రమణ బ్రహ్మారెడ్డి, అంకిరెడ్డిపాలెం డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి, కార్యదర్శి కుర్రి సాంబిరెడ్డి, ఉపాధ్యక్షుడు కుర్రి పుల్లారెడ్డి, దేవగిరి రామలింగారెడ్డి, యర్రం సాంబిరెడ్డి, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ మోజస్, దేవగిరి గంగాధరరెడ్డి, మున్నంగి సంజీవరెడ్డి, ఈదా వెంకటేశ్వరరెడ్డి, వజ్రాల వెంకటేశ్వరరెడ్డి, కొండమడుగుల జయరామిరెడ్డి, పేరెంట్స్ కమిటీ ఛైర్‌పర్సన్ మున్నంగి అనిత, విగ్రహ శిల్పి సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా క్లైమ్ లు జాగ్రత్తగా పరిశీలించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఓటరు జాబితా తుది ప్రచురణ అనంతరం జనవరి 23 వ తేది నుండి ఫిబ్రవరి 13 వ తేది వరకు అందిన క్లైమ్ లను పరిశీలించి పరిష్కరించాల్సి వుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఆర్డిఓ పి. శ్రీఖర్ లతో కలసి ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డా. తాతా సేవా కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జ్ ) , భారతీయ జనతా పార్టీ తరుపున రాచమల్లు భాస్కర రావు( జిల్లా జనరల్ సెక్రెటరీ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) తరుపున వై కృష్ణకాంత్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి) , తెలుగుదేశం పార్టీ తరుపున కంచర్ల శివరామయ్య ( కార్యాలయ సెక్రటరీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితా తుది ప్రచురణ అనంతరం జనవరి 23 వ తేది నుండి ఫిబ్రవరి 13 వ తేది వరకు ఫారం -6 క్రింద 9,733, ఫారం -6 ఏ క్రింద 29, ఫారం -7 క్రింద 8,394 , ఫారం -8 క్రింద 20,470 క్లైమ్స్ అందాయన్నారు. కొత్తగా వచ్చిన ఈ క్లైమ్స్ ను ఈఆర్ఓ లు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఫారం -8 క్రింద ఇతర నియోజకవర్గాల నుండి నివాసం మార్చడం లేదా దిద్దుబాటు కొరకు అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే ఫారం -6 క్రింద 30 సంవత్సరాల పైబడి వయస్సు వున్న ఓటర్ల వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించారని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో కోరారు. ఓటర్ల జాబితాపై వచ్చిన వ్యతిరేక వార్తలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.

# 24న అరుణాచలం గిరి ప్రదక్షణకు ఆర్టీసీ బస్సు




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షణకు ఫిబ్రవరి 24న ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు గుంటూరు టు డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలాం బుధవారం తెలిపారు. బస్సు ఫిబ్రవరి 22వ తారీకు రాత్రి 9:15 గుంటూరు లో బయలుదేరి, ఫిబ్రవరి 23 వ తారీఖున శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్ టెంపుల్ దర్శించు కొని... అరుణాచలం చేరుకుంటుందని అన్నారు. 24 వ తారీకు సాయంత్రం అరుణాచలం లో బయలు దేరి ఫిబ్రవరి 25 వ తారీకు ఉదయం గుంటూరు చేరుకుంటుందని సూచించారు. వివరాల కోసం 7382897459, 7382896403, 7382894409 నంబర్లను సంప్రదించాలన్నారు. సర్వీస్ నెంబర్ ద్వారా ఆన్లైన్ రిజర్వేషన్ చేసుకొనే అవకాశం కల్పించామని, ఈ సదవకాశం ను గుంటూరు పరిసర ప్రాంత శివ భక్తులు మరియు ప్రయాణీకులు ఉపయోగించుకోవాలని కోరారు. టికెట్ ధర రూ.2420 లుగా నిర్ణయించినట్లు చెప్పారు.

# 17న ఆర్వీఆర్ జేసీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఈ నెల 17న గుంటూరు నగర శివారు చౌడవరం ఆర్ వి ఆర్అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఇందులో భాగం గా ఫిబ్రవరి 15 %డ% 16 న రెండు రోజుల పాటూ "కొలరిడో-2024" పేరుతో టెక్నికల్, సాంస్కృతికం, క్రీడల విభాగాలలో జాతీయ స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే కొలరిడో-2024 జాతీయ స్థాయి పోటీలకు తొలి రోజు 15 న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏ పి ఎస్ సి హెచ్ ఈ (ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) చైర్మన్ కె.హేమచంద్రా రెడ్డి, ప్రముఖ సినీ డైరెక్టర్ బోయపాటి శ్రీను పాల్గొంటారని చెప్పారు. 16వ తారీకున రెండవ రోజు కొలరిడో-2024 జాతీయ స్థాయి పోటీల్లో విజేతలకు మొత్తం 5 లక్షల రూపాయల నగదు బహుమతులను, సర్టిఫికెట్లను అందించనున్నట్లు తెలిపారు. 17వ తారీకున జరిగే కళాశాల 39 వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ ఎడ్వైజర్ ప్రొఫెసర్ . వజ్జా సాంబశివరావు, ప్రముఖ సినీ హీరో తొట్టెంపూడి గోపీచంద్ విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాలలో అర్హులైన 277 మంది విద్యార్థులకు, ఒక్కో విద్యార్థికి 20 వేల రూపాయల చొప్పున, మొత్తం 55 లక్షల 40 వేల రూపాయల పూర్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ లను అతిథుల చేతుల మీదుగా అందించనున్నట్లు రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థులు జానపద, సాంస్కృతిక, నృత్య నాట్య ప్రదర్శనను, వెస్ట్రన్ డాన్స్ , మిమిక్రీ, మరియు వివిధ సందేశాత్మక నాటక ప్రదర్శనలతో అలరించనున్నారని, ఈ కార్యక్రమాల్లో కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాం డెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ తో పాటుగా కళాశాల పాలకమండలి సభ్యులు, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ మరియు అనుబంధ కళాశాలల పాలకవర్గ సభ్యులు పాల్గొనున్నారని కళాశాల అధ్యక్షులు శ్రీనివాస్ వివరించారు.

## రత్నాకర్ దర్శకత్వంలో నూతన చిత్రం ప్రారంభం



తెనాలి,మేజర్ న్యూస్: సీకె మీడియా బ్యానర్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ వన్ చిత్రం కనపర్తి రత్నాకర్ దర్శకత్వంలో బుధవారం ఉదయం చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అతిథులుగా దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుజ్జర్ల మూడి కృపాచారి పాల్గొన్నారు. బాలల చిత్ర ఆవశ్యకతను వివరించారు. నేటి విద్యావ్యవస్థ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రం ప్రేక్షులను అలరిస్తుందని ఆకాంక్షవ్యక్తంచేసారు. చిత్రాన్ని నిర్మిస్తున్న అమిరినేని వెంకట్ ప్రసాద్, సాదు సుస్మిత, కన్నెగంటి రవిలను అభినందించారు. చిత్రంలో ముఖ్యపాత్రలు పోషిస్తున్న చైల్డ్ సూపర్ స్టార్, కెజిఎఫ్ భాను ప్రకాష్, అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి వీరయ్య, బెల్లకొండ వెంకట్, కె. గోము, కనపర్తి మధుకర్, శశికిరణ్, శేఖర్, సోమేష్, రాయుడు, జీవన్ శ్రీ, నాగేశ్వరరావు, దేవిశెట్టి కృష్ణారావు, రజిని, వసంతయామిని, తులసిల పై కీలకమైన సన్నివేశాన్ని దర్శకుడు చిత్రించారు. పూజా కార్యక్రమాలను గొల్లపూడి ఉమా శంకర్ నిర్వహించగా సాదు చలపతి నటీనటుల పై క్లాప్పు కొట్టి షూటింగ్ ప్రారంభించారు. పట్టణ కళాకారుల సంఘం కార్యదర్శి గరికపాటి సుబ్బారావు, ముట్టడి ప్రకాష్, నటులు, దర్శకులు కనపర్తి బాబురావు, నటులు బడుగు మోహనరావు, మేరుగ సంజీవరావు, నవీన్ తదితరులు చిత్ర టీంను అభినందించారు. తొలుత నాట్యాచారిణి ఎ. వెంకటలక్ష్మీ శిష్యబృందం ప్రదర్శించిన నృత్యాలు, ప్రిహాన్స్, శ్రుతి సాయిలు ప్రదర్శించిన ఫోక్ డాన్సు అలరించాయి.ఈ చిత్రానికి డి.వొ.పిలుగా రమేష్, బాస్కర్లు, ఆర్ట్ డైరెక్టర్స్ ఎం. వెంకట్, కె. శ్రీనులు పనిచేస్తున్నారు. మేకప్, కాస్ట్యూమ్స్ డిజైనర్గా వెనిగళ్ళ వెంకటేశ్వరరావు (సురభి), స్టిల్స్ డి.మధులు సాంకేతిక నిపుణులు కార్యక్రమాన్ని ఎం.శ్రీకాంత్,ఎం.సుబ్బారావు,సంజయ్ పర్యవేక్షించారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. ఏపీ జెఎసి



పొన్నూరు మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఐక్య జేసీ ఆధ్వర్యంలో స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కు బుధవారం మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు పెన్షనర్లు, కాంట్రాక్, ఔట్సోర్సింగ్ ఎన్.ఎం.ఆర్. డైలీ ఫుల్ టైమ్ వర్కర్స్ పనిచేస్తున్నారని,ప్రతి ఉద్యోగికి ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలు ఉన్నాయన్నారు. 12వ పి.ఆర్.సి. కమీషన్ వేసినప్పటికీ నేటికి ఏ మాత్రం ప్రగతి లేదని వారు వాపోయారు. సంఘాలతో చర్చించి, జిల్లాల పర్యటనలు, ఉద్యోగుల నుండి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేసి ప్రభు త్వానికి నివేదికను సమర్పించుటకు చాలా గడువు కావాల్సివుంటుందని,01.07.2023 నుండి 12వ పి.ఆర్.సి. అమలు కావలసి ఉండగా ఇప్పటివరకు అమలు కు నోచుకోలేదన్నారు. విపరీతంగా ధరలు పెరిగి నందున తక్షణమే మధ్యంతర భృతి (0.05) 30% తక్షణమే ఉద్యోగులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యోగులు తమ సొంత డబ్బును సన్ప్రిప్షన్గా కడుతూ పి.యఫ్., ఎ.పి.జి.యల్.ఐ. లోన్స్, పార్ట్ ఫైనల్స్ దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి పెండింగ్ ఉన్నాయని,సరెండర్ లీవ్ అయినా క్యాష్మెంటు, మెడికల్ రీయంబర్స్మెంటు, 11వ పి.ఆర్సి, డి. ఎ బకాయిలు ఉద్యోగుల టి.ఎ, డి.ఎ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగులో ఉన్నాయని వారు వాపోయారు. తక్షణమే ఇరవై ఐదు వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు .అనేకసార్లు ప్రాతినిధ్యంలు, ఎ.పి. సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికీ ఫలితం శూన్యమన్నారు .కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరించే విషయంలోనూ నేటికీ ఒక స్పష్టత రాలేదని వారు వాపోయారు. ఉద్యోగ నియమకమైన వారందరినీ క్రమబద్ధీకరించాలని, డిపార్ట్మెంట్ వారీగా ఉన్న సమస్యలు అధికంగా ఉన్నాయి. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం తప్పనిసరి పరిస్థితుల్లో గౌరవనీయ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నోటీసు సమర్పించి ఎ.పి. జె.ఏ.సి పక్షాన నేడు పొన్నూరు తాలూకా కేంద్రంలో 200 మందితో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం కాకుండా పై సమస్యలను పరిష్కరించాలని , మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30% తక్షణమే ప్రకటించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## పొన్నూరు డిప్యూటీ తహసీల్దార్ గా ప్రశాంతి బాధ్యతలు స్వీకరణ



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండల తహసీల్దార్ కార్యాలయం డిప్యూటీ తహసీల్దార్ గా ఐ. ప్రశాంతి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పొన్నూరు బదిలీ అయినట్లు ప్రశాంతి పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

# దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయకం...జక్కా రవీంద్రనాథ్



పొన్నూరు మేజర్ న్యూస్ : నేటి యువతకు ముఖ్యంగా ప్రజా జీవితంలో ఉన్న ప్రతీ ఒక్కరూ దామోదరం సంజీవయ్య గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి"లి అని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా రవీంద్రనాథ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని బుధవారం పొన్నూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన జక్కా రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో దామోదరం సంజీవయ్య ప్రస్థానం చిరస్మరణీయం అని, తొలి దళిత ముఖ్యమంత్రిగా, అతిపిన్న వయసు ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా, వివిధ శాఖల మంత్రిగా వారు చేసిన నిస్వార్థ, నిష్కళ సేవలు నిరుపమానమని, నేటి యువత, ముఖ్యంగా రాజకీయాలలో ఉన్న ప్రతిఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని, నిజమైన ప్రజాసేవకు సంజీవయ్య శాశ్వత చిరునామాగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలికొండ రవిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూరపాటి సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తాడిశెట్టి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ రేవంత్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా రవి దేవరాజు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా రవి దేవరాజు నియమితులైనారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు శివారు ఏటుకూరు గ్రామానికి చెందిన రవి దేవరాజు వైసిపి ప్రారంభం నుంచి పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. గతంలో ఆయన గ్రామ ఉపసర్పంచ్, ఎంపీటీసీగా పనిచేశారు. మాజీ హోంమంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, జి డి సి సి బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాముకు విధేయుడిగా పేరుపొందారు. ప్రస్తుత ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ కన్వీనర్ బలసాని కిరణ్ కుమార్ తో కలిసి నడుస్తున్నారు. మండలంలో కిరణ్ కుమార్ కు అత్యధిక మెజార్టీ సాధించే విధంగా పావులు కదుపుతున్నారు. ఆయన వెంట నడుస్తూ ప్రతి కార్యక్రమానికి హాజరవుతున్నారు. తన నియామకానికి సహకారం అందించిన పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా రవి దేవరాజు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని రవి దేవరాజు స్పష్టం చేశారు.

# విలువలు కలిగిన వ్యక్తి గ్రంధి సుబ్బారావు - మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జీవితాంతం విలువలతో బతికిన గొప్ప మనిషి కేన్ సంస్థల వ్యవస్థాపకుడు గ్రంధి సుబ్బారావు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గ్రంధి సుబ్బారావు జయంతి సందర్భంగా సంపత్నగర్లోని అయ్యప్ప దేవాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి విడదల రజిని హాజరయ్యారు. గ్రంధి సుబ్బారావు దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ స్వయం కృషితో ఉన్నతశిఖరాలకు చేరుకున్న గొప్ప వ్యక్తి గ్రంధి సుబ్బారావు అని కొనియాడారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను ఏ మాత్రం మరిచిపోని మంచి మనిషి అని ప్రశంసించారు. గ్రంధి కాంతారావుతోపాటు ఆయన కుటుంబసభ్యులతో కొద్ది సేపు గడిపారు. సుబ్బారావు జయంతి సందర్భంగా ఆయా అన్నదాత సత్రాలు, వృద్ధాశ్రమాల కోసం సిద్ధం చేసిన అన్నదాన వాహనాలను మంత్రి విడదల రజిని చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులుగా వాలంటీర్లు - మన్నవ మోహనకృష్ణ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు అరాచక శక్తులుగా మారారని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మనోహన్ కృష్ణ విమర్శించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తున్నామనే ముసుగులో గ్రామాల్లో, పట్టణాల్లో కొందరు వాలంటీర్లు మారీచుల అవతారం ఎత్తి సాగిస్తున్న అసాంఘిక కార్యకలపాలకు అంతే లేకుండా పోయిందన్నారు. మహిళలపై లైంగిక వేదింపులు, అత్యాచారాలకు పాల్పడటం, ఇసుక అక్రమ రవాణా, వృద్ధుల పింఛన్ల సొమ్ము కాజేయడం, అక్రమ మద్యం తరలించడం, పింఛను సొమ్ము దొంగిలించడం, కాళీగా వున్న స్థలాలు ఆక్రమించడం, పింఛను ఇవ్వలేదని ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడటం, మహిళల మెడలో గొలుసు దొంగతనాలు, హత్యలకు పాల్పడటం ఇలా అనేక నేరాలకు పాల్పదుతున్నారనీ ధ్వజమెత్తారు.. ఇటువంటి దుర్మార్గులకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అంటూ ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయాల ప్రజా ధనం ఖర్చు చేసి పురస్కారాలు ఇవ్వడం సిగ్గుచేటున్నారు. ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సంక్షేమ



పథకాలు అందించాల్సిన వాలంటీర్లు.. వైసీపీ నాయకుల సేవలో తరిస్తున్నారని, ప్రభుత్వం నుంచి వేతనం తీసుకుంటూ.. అధికార పార్టీకి ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు పథకాల చేరవేత కంటే వైసీపీ కార్యక్రమాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మోహనకృష్ణ మండిపడ్డారు. "రాష్ట్రంలో గ్రామ, వార్డు వాలంటీర్లకు వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం.. ఏటా 1,566 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది. గడిచిన నాలుగున్నరేళ్లలో 6వేల 264 కోట్ల రూపాయలు చెల్లించింది. ఏటా పురస్కారాలు, సత్కారాల ఖర్చులు, సెల్ ఫోన్ బిల్లులు, సాక్షి పత్రిక కొనుగోళ్ల కింద చెల్లించే రూ.825 కోట్లు కూడా కలిపితే వీరిపై వెచ్చిస్తున్న మొత్తం 7,089 కోట్ల రూపాయలు. ఇక వాలంటీర్లకు శిక్షణ పేరుతో ముఖ్యమంత్రి జగన్ తన సొంత పార్టీ రాజకీయ వ్యవహారాలు నడిపించేందుకు ఏర్పాటు చేసిన ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీకి నాలుగేళ్లలో కట్టబెట్టిన సొమ్ము 270 కోట్ల రూపాయలు. ఇది కూడా కలిపితే అయ్యే మొత్తం 7వేల 359 కోట్ల రూపాయలు. ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తూ వాలంటీర్లతో జగన్ ప్రజలకు అందిస్తున్న సేవ.. పింఛన్లు ఇవ్వడం, ఇతర పథకాల అమలుకు సహాయకారులుగా వినియోగించడమే. ఇది పైకి కన్పించే వాస్తవం. కానీ సేవ ముసుగులో ఎన్నికల్లో వైసీపీకి ఓటు వెయ్యకపోతే పథకాలు, పింఛన్లు రద్దు చేస్తామని వీరి ద్వారా ఓటర్లను బెదిరిస్తున్నారు. అంతేకాదు పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తీసుకొచ్చే భాధ్యతను, ముఖ్యమంత్రి బహిరంగ సభలకు జనాన్ని తరలించడానికి కూడా వాలంటీర్లను ఉపయోగించుకొంటున్నారు. రానున్న ఎన్నికల్లో వీరి ద్వారా పెద్దఎత్తున నగదు పంపిణీ చేయించి ఎన్నికల్లో లబ్ది పొందాలని జగన్ రెడ్డి చూస్తున్నారు. దీనిపై ఎన్నికల సంఘం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి." అని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా ఇండస్ట్రీ అకడమియా ఇంటరాక్షన్ ప్రోగ్రామ్



చేబ్రోలు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ అకడమియా ఇంటరాక్షన్ ప్రోగ్రామ్"ను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంకాక్‌లోని అపారి ( ఆసియా-పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్) ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలను అధ్యాపకులతో మాత్రమే కాకుండా ఇండస్ట్రీ ప్రముఖులతో బోధిస్తే సాంకేతికంగా ఉత్తమ ఫలితాలను రాబట్టువచ్చునని పేర్కొన్నారు. ఇండస్ట్రీలతో ఎక్కువగా అవగాహన ఒప్పందాలను ఏర్పరచుకుంటే విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ స్కిల్స్ అందించడంతో పాటు ఇంటర్న్‌షిప్స్‌కు పంపించడానికి వీలుగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీల్లో అభ్యర్థుల కొరత ఎక్కువగా ఉందని... నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు మంచి మంచి అవకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కర రావు మాట్లాడుతూ అగ్రికల్చర్ విద్యనభ్యసించే విద్యార్థులు రైతులకు అవసరమైన రీసెర్చ్ టెక్నాలజీలను అందించి మార్కెటింగ్ మెలుకువలను నేర్పించాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఇక్రిసాట్ మాజీ సైంటిస్ట్ డాక్టర్ కేపీసీ రావ్, హైదరాబాద్‌లోని ఎన్ఐపీహెచ్ఎం జాయింట్ డైరక్టర్ డాక్టర్ కేపీ విధు, ఖరగ్‌పూర్‌లోని ఐఐటీ ప్రొఫెసర్ పీ.శ్రీనివాసరావ్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# 16వ తేదీన జరిగే రవాణా బంద్ జయప్రదం చేయండి.. అరే టి రామారావు

పొన్నూరు మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం డ్రైవర్ ఎవరైనా యాక్సిడెంట్ చేసినట్లయితే పది సంవత్సరాలు జైలు శిక్ష లేదా పది లక్షల రూపాయల వరకు జరిమానా విధించాలని తీసుకొచ్చిన నూతన చట్టం సెక్షన్ 106(1)%d%2 రద్దు చేయాలని ఈనెల 16వ తేదీన అఖిలభారత రవాణా కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా బందుకు పిలుపు మేరకు ఏఐటీసి నాయకత్వంలో పనిచేస్తున్న ఆటో స్టాండ్ లకు సంబంధించిన కార్మికులు అందరూ కూడా 16వ తేదీ నాడు జరిగే బందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఆరేటి రామారావు పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో కార్మిక రంగంలో ఉన్నత విద్యలు అభ్యసించినప్పటికీ కొంతమంది కార్మికులు స్వయంకృషితో ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారని అన్నారు, ఈ ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆటో డ్రైవర్లకు జీరో ఫైనాన్స్ వడ్డీతో బ్యాంకులు ద్వారా రుణాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ,ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం




తీసుకొచ్చిన నూతన చట్టాన్ని 106(1)%d%2 రద్దు చేయాలని రోడ్డు నిర్వహణ ఏలైన్మెంట్ జిగ్జాగ్ రోడ్లు గ్రామాల్లో నుండి జాతీయ రహదారులు నిర్వహణ ఒకే రోడ్డుమీద నడిచే పశువుల నుండి టూవీలర్ దగ్గర నుండి హై స్పీడ్ వాహనాల వరకు ఒకే రోడ్లో వెళ్ళటం వలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయని గతంలో ఐఐటి జాతీయ సంస్థ ఒక నివేదిక ఇచ్చినప్పటికీ వాటి మీద దృష్టి పెట్టకుండా వాటిని సరిచేయకుండా కేంద్ర ప్రభుత్వం యాక్సిడెంట్లకి డ్రైవర్లను బాధ్యులను చేస్తూ 10 సంవత్సరాలు జైలు శిక్ష విధించాలని 10 లక్షల రూపాయలు జరిమానా విధించాలని తీసుకువచ్చిన చట్టం సరైనది కాదని తక్షణమే చట్టాన్ని రద్దు చేయాలని ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2019లో మోటార్ వాహనాల చట్టం సవరణ చేసి చిన్న చిన్న పొర పాట్లకు భారీ మొత్తంలో పెనా ల్టీలు డ్రైవర్లకు జైలు శిక్షలు 304ఏ లాంటి చట్టాలు జీవో నెంబర్ 21 తీసుకువచ్చిందని దీనివలన అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు 10 శాతం నుండి 100 శాతానికి పెరిగాయని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచారని అన్ని రకాల స్పేర్ పార్ట్స్ పై జీఎస్టీ 18% వసూలు చేస్తున్నారని గ్రీన్ టాక్స్ ఇన్సూరెన్స్ ప్రీమియం పెంచారని ఇప్పటికే ప్రతి నెల ఫైనా న్సుల కిస్తీలు చెల్లించలేక ఓనర్ %d% డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని ఏదైనా ప్రమాదం జరిగిన పుడు డ్రైవర్లకు ఎటువంటి భద్రతా లేదని డ్రైవర్ల పై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన జరిగే రవాణా బందు లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కోల్డ్ స్టోరేజ్ లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తాం

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలు పేటలో గత నెల 19 న శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన ప్రమాదంలో నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందే విధంగా న్యాయం చేస్తామని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం తెలిపింది .బుధవారం కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత నెలలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించిందనీ లక్ష 20 వేల నుండి లక్ష 25 వేల బస్తాల వరకు అగ్నికి దగ్ధం అయినాయని తెలిపారు .స్టోరేజీలో 600 మంది రైతులు తమ సరుకును నిలువ చేశారని దానికి సంబంధించి 40 కోట్ల రూపాయల మేరకు బీమా ఉందన్నారు. ప్రమాదం జరిగిన మీదట సంబంధిత రికార్డులను మండల రెవెన్యూ అధికారులు స్వాధీనం పరుచుకోవడం జరిగిందని యాజమాన్యం తెలిపింది. ప్రమాద దృశ్యాలను డ్రోన్ కెమెరా ద్వారా సర్వే జరిపి నష్టాన్ని అంచనా వేశారని తెలియజేశారు .భీమా చేసిన రైతులందరికీ తగు న్యాయం చేస్తామని శుభం మహేశ్వరి యాజమాన్యం తెలిపింది.

## అలరించిన భక్తి సంగీత విభావరి




గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక రెడ్డిపాలెం ఆదిత్య నగర్ శ్రీ సాయిబాబా మందిరం 29వ వార్షిక మహోత్సవాల సందర్భంగా స్వరరాగసుధ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయనీగాయకులు కె.వి. శాయిబాబా శర్మ, కృష్ణకుమారి, సీతారావమ్మలు పలు భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ, తబలాపై షణ్ముఖశర్మ వాయిద్య సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## 17న నిర్విరామ వీణాఝరి

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం పద్మావతి కళ్యాణమండపంపై రామరాజు ఫౌండేషన్, వాగ్దేవి సంగీత నిలయం ఆధ్వర్యంలో 17వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు ప్రముఖ సంగీత విద్వాంసులచే వీణా కచేరి నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాస్ తెలిపారు. ప్రముఖ సంగీత విద్వాంసులు రామరాజు లక్ష్మీశ్రీనివాస్, డి. శ్రీనివాస్, ఎ. భారతీదేవి తదితరులచే వీణా కచేరి జరుగునున్నారు. ఈ సందర్భంగా జరిగే సభలో డి. శ్రీనివాస్‌ను పద్మశ్రీ డాక్టర్ ఈమని శంకరశాస్త్రి స్మారక పురస్కారంతో సత్కరించనున్నట్లు తెలిపారు.

## మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య



పెదకాకాని మేజర్ న్యూస్: బుధవారం సాయంత్రం శాసనసభ్యులు శ్రీ కిలారి వెంకట రోశయ్య మల్లేశ్వర స్వామి దర్శించుకున్నారు దేవస్థానానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ ఉప కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు , ఆలయ పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు , పాలకమండలి సభ్యులు మేళ తాళములతో సాదర స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షణ అనంతరం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వార్లను శాసనసభ్యులు దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు, వేదపండితులు శాసనసభ్యులకు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఉప కమీషనర్ దాసరి శ్రీరామ వర ప్రసాదరావు, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు గౌరవ శాసనసభ్యులకు శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, శ్రీ స్వామి వారి దివ్య ప్రసాదములు అందజేసినారు .

# ఈ అపూర్వ విజయం ఉన్నత విజయాలకు సోపానం కావాలి

## జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పండగ వాతావరణంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా మహిళల క్రికెట్ జట్టు సాధించిన అపూర్వ విజయం మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు సోపానంగా చేసుకోవాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఆడుదాం-ఆంధ్రా తొలి సీజన్ విజేతలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం విశాఖపట్నంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ అర్బన్ సిద్ధార్థ నగర్ వార్డు సచివాలయం) నుంచి వెళ్లిన మహిళా క్రికెట్ జట్టు ఫైనల్లో విజయం సాధించి రూ. 5 లక్షల నగదు బహుమతి, ట్రోఫీలను అందుకుంది. ఈ జట్టు సభ్యులు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావును కలిసి ట్రోఫీని అందజేశారు. జట్టు సభ్యులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి, కోచ్, మేనేజర్, నోడల్ అధికారులను కలెక్టర్ డిల్లీరావు అభినందించారు. మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చెన్నై సూపర్ కింగ్స్ దత్తత తీసుకున్న కేవైఎం విష్ణువర్ధినికి అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఆడుదాం-ఆంధ్రా పోటీలను భారీ స్థాయిలో నిర్వహించిందని.. ఈ పోటీల్లో విజయం సాధించిన ఎన్టీఆర్ జిల్లా మహిళల క్రికెట్ జట్టు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటి జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి పేరుతీసుకురావాలని సూచించారు. క్రీడలను ఆరోగ్యకర జీవనశైలిలో భాగంగా చేసుకునేలా చేయడంతో పాటు మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ఉద్దేశించిన ఆడుదాం ఆంధ్రా పోటీల్లో సాధించిన విజయం అందించిన స్ఫూర్తితో కొత్త ఉత్సాహంతో నిరంతర సాధన చేసి.. పెద్ద పెద్ద టోర్నీల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) ఎస్ఏ అజీజ్, జట్టు కోచ్ ఎస్.మాధవీదేవి, మేనేజర్ ఎస్.పురుషోత్తం, నోడల్ అధికారి షేక్ అహ్మద్ తదితరులను కలెక్టర్ డిల్లీరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో కార్యాలయ అధికారి ముంతాజ్ బేగం, జట్టు సభ్యులు ఎం.భావన (కెప్టెన్), ఏవై రాణి, ఎం.గీతాంజలి, కేవైఎం విష్ణువర్ధిని, ఎం.లేఖన, సయ్యద్ మహెనూర్, ఎం.పూజిత, ఎంఏ ముస్కాన్, వి.గాయత్రీదేవి, వీవీ మాధవి, కె.కీర్తి, ఐ.చందన, జి.నోషిని, లాక్షణ్య శృతి నాయుడు, ఎన్.కీర్తి తదితరులు హాజరయ్యారు. మహిళా క్రికెట్ జట్టుకు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్, ఆడుదాం-ఆంధ్రా జిల్లా నోడల్ అధికారి డా. పి.సంపత్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్ఈవో





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** సూర్యారావుపేటలోని కర్ణాటి రామ్మోహన్ రావు మున్సిపల్ హైస్కూల్ ను గురువారం జిల్లా పాఠశాల విద్య అధికారి (డీఎస్ఈవో) యు.వి.సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరలో పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ఏ విధంగా సన్నద్ధమవుతున్నారనే అంశాన్ని పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనస్సు ఏకాగ్రతలతో చదువుపై దృష్టిపెట్టినప్పుడు మంచి ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలల్లో అధునాతనమైన మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. 8, 9వ తరగతి విద్యార్థుల బైజూస్ కంటెంట్ ట్యాబ్‌ల వినియోగాన్ని డీఎస్ఈవో పరిశీలించారు. అదే విధంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ తీరును కూడా పరిశీలించారు.



## ఒకే వల, రెండు కత్తులు..

# మరి పొత్తుల పార్టీ పరిస్థితి ఏంటి ?




**పెడన, మేజర్ న్యూస్ :** రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో పెడన ఒక హార్ట్ టాపిక్ గా మారింది. నిన్న మొన్నటి వరకు అధికార పార్టీ వైసీపీలో మంత్రి జోగి రమేష్ కొనసాగుతుండగా ఇంచార్జ్ ఎవరు అనేదానిపై ఆ పార్టీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. దీంతో ఆ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక క్లారిటీ ఇచ్చారు.అయితే ఇటీవల జనసేన తో టిడిపి పొత్తు మొదలైన విషయం తెలిసిందే అయితే ఆనాటి నుండి పెడన నియోజకవర్గ జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి ఎవరు అనేదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంటూ వస్తుంది. ఒకే వలలో రెండు కత్తులు అన్న చందంగా ఇటుపక్క రాజకీయ అనుభవం గల బూరగడ్డ మరొక పక్కా పెడన నియోజవర్గంలో టిడిపి సీనియర్ నాయకుడు పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కాగిత వారసుడు కృష్ణ ప్రసాద్ తమ తమ పార్టీ కార్యక్రమాలను విడివిడిగా చేసుకుంటూ పోతున్నారు.ప్రస్తుత తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాగితా కృష్ణ ప్రసాద్ కొనసాగుతూ తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు.దీంతో కొంత కేడర్ ఆయన వెనుక నియోజకవర్గం లో నడుస్తూ వస్తుంది. అయితే ఇది ఇలా ఉండగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ కూడా అదే తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ తనదైన శైలిలో సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ పెడన నియోజవర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థిని నేనే అంటూ బహిరంగంగా చెప్పడం జరుగుతుంది. దీంతో కాగిత వర్గీయులలో గందరగోళం ఏర్పడే పరిస్థితిలో నెలకొంటున్నాయి. ఎవరు అభ్యర్థి ఎవరు తరపు పని చేయాలని తెలియక టిడిపి, జనసేన కార్యకర్తలు అయోమయంలో ఉండిపోతున్నారు. ఇది ఇలా ఉండగా వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము తననైన శైలిలో అందరినీ ఆకట్టుకుంటూ ప్రజా దీవెన కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నారు. ఏది ఏమైనా టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ప్రకటించే వరకు పెడన నియోజకవర్గం రాష్ట్రంలో చర్చనీఅంశం అయింది. ఉమ్మడి పార్టీల అభ్యర్థి కోసం నియోజకవర్గ ప్రజలంతా ఎదురుచూస్తూ ఉన్నారు.

## అత్యంత పారదర్శకంగా దరఖాస్తుల పరిష్కారం



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. ఎలాంటి అపోహలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో వివిధ ఫారాలను పరిష్కరిస్తున్నట్లు డీఆర్వో వి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఆర్వో వి.శ్రీనివాసరావు... గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అర్హులైన వారు ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సహించడం, తుది జాబితా ప్రచురణ అనంతరం అందిన ఫారాల పరిష్కారం, ఓటింగ్ విధానంపై అవగాహన కార్యక్రమాలు, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీఆర్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫారం-6, ఫారం-7, ఫారం-8లను మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతోందని తెలిపారు. ఓటు బదిలీకి సంబంధించిన దరఖాస్తుల సమాచారాన్ని రాజకీయ ప్రతినిధులకు అందించగా.. పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో డీవీ కృష్ణ (సీపీఐ-ఎం), పి.ఏసుదాసు (ఐఎన్‌సీ), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్ సీపీ), వై.రామయ్య (తెదేపా), కె.గణేష్ (బీజేపీ), కె.పరమేశ్వరరావు (ఆప్), ఎం.వినోద్ కుమార్ (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందచేత



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మట్టి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను అవనిగడ్డ సోసైటీ చైర్మన్ రేపల్లె శ్రీనివాసరావు సోసైటీ కార్యాలయంలో అందచేశారు. బుధవారం సోసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన గుడివాక పూర్ణచంద్రరావు గత నెల 24 వ తేదిన మృతి చెందగా వారి కుమారుడు శివరామకృష్ణకు 10 వేల రూపాయల విలువ గల చెక్‌ను అందచేశారు. మృతి చెందిన పూర్ణచంద్రరావుకు సోసైటీలో ఖాతా ఉందని సెక్రటరీ అమ్మారావు చెప్పారు.

## లబ్ధి చేకూర్చే వాటినే ప్రోత్సహించాలి





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మహిళలకు, రైతులకు లబ్ధి చేకూర్చే ఇటువంటి ప్రాజెక్టులను ప్రోత్సహించాలని శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. లంకమ్మ అమ్మవారి ఆలయం ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మర్స్ పరివార్ హోల్ సేల్ మార్ట్‌ను సింహాద్రి రమేష్ బాబు బుధవారం ప్రారంభించి మాట్లాడారు. మహిళలు తయారు చేసిన పచ్చళ్ళు, పిండి వంటకాలకు, రైతులు పండించిన ఆహార ఉత్పత్తులకు మధ్య దళారులు లేకుండా నేరుగా కొనుగోలు చేసి మార్కెట్ సాధుపాయం కల్పిస్తున్న ఫార్మర్స్ పరివార్ ఉత్పత్తులను ప్రజలు వాడుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ఫార్మర్స్ పరివార్ సి.ఇ.ఒ తుర్లపాటి సురేష్ మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫార్మర్స్ పరివార్ హోల్ సేల్ మార్ట్‌లు తెలంగాణాలో 65 ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ మాడుగులలో నూతనంగా అవనిగడ్డలో ప్రారంభించామన్నారు. రైతులు పండించిన ఆహార ఉత్పత్తులు, మహిళలు తయారు చేసిన పచ్చళ్ళు, పిండి వంటలను సేకరించి థాయ్‌లాండ్, మలేషియా, సింగపూర్, శ్రీలంక వంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. దళారుల ప్రమేయం లేకపోవడం వల్ల రైతులకు, వినియోగదారులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. మేనేజర్ సాయి జ్యోత్స్న మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో ఫార్మర్స్ పరివార్ మార్ట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తొలితగా జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడిన ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీదేవి, ఆర్ అండ్ బి డిఇ వరలక్ష్మీ, డిఆర్‌డిఏ ఎరియా కో ఆర్డినేటర్ రవితో పాటు పలువురు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి మహోత్సవ కార్యక్రమము బుధవారం కలెక్టరేట్ స్పందన హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత దామోదరం సంజీవయ్య చిత్రపటానికి ఎస్సీ కమిషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్ పి.రాజబాబు, డిఆర్వో, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ కష్టపడిన వారు ఉన్నత శిఖరాలు చేరుకుంటారని, అందుకు దామోదరం సంజీవయ్య జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆనాటి సామాజిక పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని అత్యున్నత స్థాయికి ఎదిగిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో రుగ్మతలు విద్య ద్వారా ఛేదించి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. మొట్టమొదట భూ సర్వే చేయించారని, నిర్బంధ విద్య, మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేశారని, విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఎస్సీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించారని, తెలుగును ప్రథమ భాషగా గుర్తించారని, బిసి ఎస్సీలకు రిజర్వేషన్ల శాతం పెంపు చేశారని, వృద్ధాప్య పింఛను, వితంతు పింఛను అమల్లోకి తేవడంతో పాటు 6 లక్షల మందికి పట్టాలు ఇచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ విద్య కొందరికే అనే విధంగా ఆనాటి సామాజిక పరిస్థితులు ఉండేవని, సంజీవయ్య విద్య పట్ల ఆసక్తితో, పరిమిత అవకాశాలతో కష్టపడి చదివి నిజాయితీ నిబద్ధతతో రాష్ట్ర అత్యున్నత పదవి పొందారని అన్నారు. భగవంతుడు అందరినీ సమానంగా సృష్టించాడని, ఆనాటి సామాజిక పరిస్థి తులను బట్టి తరతరాలుగా యుగయుగాలుగా నెలకొన్న సామాజిక రుగ్మతలు తలచుకుంటూ బ్రతకడం కష్టమని, గతాన్ని జీవిత పాఠంగా తీసుకోవాలని, పాత భావజాలాన్ని వదలాలని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచిం చారు. మహనీయులను స్మరించుకున్నప్పుడు వారు జీవితంలో ఎలా పైకి ఎదిగారో గమనించాలని, ఆత్మస్థైర్యంతో స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, దళిత సంఘాల నాయకులు కొడమంచి చంద్రశేఖర్ బేతపూడి రవి, ఎగోని గాంధీ తదితరులు దామోదరం సంజీవయ్య సేవలు కొనియాడారు. డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దామోదరం సంజీవయ్య జయంతిని ఘనంగా జరపాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు తోలుత సభకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## సంజీవయ్య సేవలు ఆదర్శనీయం

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బీవీ విజయభారతి తదితరులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దామోదరం సంజీవయ్య నిరాడంబరత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. 38 సంవత్సరాల పిన్న వయసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి దామోదర సంజీవయ్యకు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీఎం డీఐసీ ఎ.సుధాకర్, కలెక్టరేట్ ఏవో నాగలక్ష్మి పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి మారు పేరు సంజీవయ్య



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నీతి నిజాయితీకి మారు పేరు, నిస్వార్థమైన త్యాగజీవి భారతదేశ మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని పలువురు పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని గాంధీక్షేత్రంలో బుధవారం టిడిపి నేతలు సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి సంజీవయ్య సేవలను కొనియాడారు. 29 సంవత్సరాల వయస్సులో మొట్టమొదటి సారిగా ఎం.ఎల్.ఎ ఎన్నికై అప్పట్లో రికార్డు సృష్టించారని, 31 సంవత్సరాల వయస్సులో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంలో సి రాజగోపాలచారి క్యాబినెట్‌లో మంత్రిగా ఎన్నికైయ్యారని, 39 సంవత్సరాల వయస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా దేశంలోని మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా అతి చిన్న వయస్సులో ముఖ్యమంత్రి పదవిని పొందిన రాజకీయ నేతగా పేరు ప్రఖ్యాతలు పొందిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. దేశంలో మొట్ట మొదటి వృద్ధాప్య, వితంతు ఫించన్ పథకం, రాష్ట్రంలో దళితులకు ఆరు లక్షల ఎకరాల ఇళ్ళ పట్టాల పంపిణీ, ఎస్.సి రిజర్వేషన్లు 14 నుండి 17కు, బిసి రిజర్వేషన్లు 24 నుండి 38 వరకు పెంచడంతో పాటు కాపులకు రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తి సంజీవయ్య అన్నారు. రాజకీయంగా ఉన్నత పదవులు అనుభవించిన నిరాడంబర జీవితాన్ని సంజీవయ్య గడిపారయని, సంతానం ఉంటే వారి కోసం సంపద పోగేసే ఆలోచన వస్తుందేమో అని భార్య కృష్ణవేణమ్మను ఒప్పించి పిల్లలు కనకుండా జీవితం గడిపిన సంజీవయ్య 1967 లో ఘోరమైన రోడ్డు ప్రమాధానికి గురై కాలక్రమేణ అనారోగ్యానికి గురై 1972 మే 8 వ తేదిన సంజీవయ్య తుది శ్వాస విడిచారన్నారు. అదే రోజు సంజీవయ్యకు వివాహ వార్షికోత్సవం రావడం విశేషం అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దండమూడి చౌదరి,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి నాయకులు ఎం ఆదినారాయణ, కర్రా సుధాకర్, మేడికొండ విజయ్, తాడికొండ చిన్న, మండలి రాంమోహన్‌రావు, యలవర్తి ఆది, మద్దూరి కాంతారావు, కురాకుల ప్రసాద్, విశ్వనాధుని మురళి, చెన్ను గాంధీ, శ్రీనివాసరావు, గోవిందు, తండు గంగాధర్ పాల్గొన్నారు.

## విమాన గోపురం పనులకు భూమి పూజ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పురాతన దేవాలయంగా వెలుగొందుతున్న లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో గీతామందిరానికి విమాన గోపుర నిర్మాణ పనులను బుధవారం శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, కెప్టన్ లక్ష్మీ దంపతులు నిర్మాణ పనులను ప్రారంభించారు. మాఘపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆలయ ధర్మకర్త వై శ్రీహరి బాబు చెప్పారు. ఈ సందర్భంగా పురోహితులు విశ్వకేశన పూజ, భూమి పూజ నిర్వహించగా పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గోని శ్రీ విష్ణు సహస్ర నామ సోత్రం, లలిత సహస్ర నామ శోత్ర పారాయణాలు సామూహికంగా పటనం చేశారు. స్వామి వార్లను సింహాద్రి దంపతులు దర్శించుకోగా మంత్ర పుష్పం, తీర్ధప్రసాదాలను ఆలయ అర్చకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన దేసు జగన్ మోహన్‌రావు బిజెపి, బచ్చు వెంకట నాగ ప్రసాద్ జనసేన పాల్గొన్నారు.

## ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న బండి రామకృష్ణ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** గూడూరు మండలం కోక నారాయణ పాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ శ్రీ వీరనాల నాంచారయ్య, చందన కోటేశ్వరావు, చోడగం శ్రీనివాసరావులు బండి రామకృష్ణ కు దేవాలయ నిర్మాణం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు దాసరి ఉమాసాయిరాం, చోడగం వినాయక్, శాయనసురేష్, మచిలీపట్నం జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, వంపు గడవలచౌదరి,కూనపురెడ్డి ప్రసాద్, మోకారవి, ఈవనమణిబాబు, గంపలకృష్ణ, కొండిశెట్టిహర్ష, విన్నకోట శ్రీకాంత్, కర్ర రామకృష్ణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్న ఇనకుదురు పోలీసులు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీసు యంత్రాంగం జల్లెడపడుతూ, అక్రమ మద్యం రవాణాకు విక్రయాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఇనకుదురు ఎస్ ఐ కి రాబడిన సమాచారం మేరకు బందరు ఇన్చార్జి డిఎస్పి నాగరాజు ఆధ్వర్యంలో ఇనకుదురు సీఐ పర్యవేక్షణలో ఎస్సై తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఓడుగు ఏడుకొండలు 42 గారాలదిబ్బకు చెందిన వ్యక్తి కొజ్జిల్లి పేట సందులో మద్యం విక్రయిస్తుండడంతో అందిన సమాచారం మేరకు అతడిని గుర్తించి, అతని వద్ద నుండి 10 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ఇనకుదురు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

## మానసిక అనారోగ్యంతో తిరుగుతున్న మహిళ కుటుంబానికి అప్పగింత



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మానసిక అనారోగ్యంతో తిరుగుతున్న మహిళను వారి కుటుంబ సభ్యులు చెంతకు సురక్షితంగా చేర్చిన ఇనకుదురు పోలీసులు. భీమవరానికి చెందిన ఒక మహిళ తన కుటుంబంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ తిరుగాడుచు మచిలీపట్నం ఇనకుదురు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతూ ఉండగా ఒక ఆటో డ్రైవర్ ఆమెను పోలీస్ స్టేషనుకు తీసుకువెళ్లి అప్పగించగా, ఇనకుదురు సిఐ పర్యవేక్షణలో పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది ఆమె వివరాలు తెలుసుకొని ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి క్షేమంగా అప్పగించారు.

## ఓటర్ల జాబితా పై పూర్తి అవగాహన కల్పించుకోవాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఇంచార్జ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి శ్రేణులు కలిసి పనిచేయాలని బూత్ కన్వీనర్లు ఓటర్ల జాబితా పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని ప్రతి ఒక్క ఓటు విలువైనదేనని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన టిడిపిపొత్తు ఏర్పరుచుకున్నాయని పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జనసేన టిడిపి శ్రేణులు ఐక్యంగా ముందుకు వెళ్లాలని 2024లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గల్లా తిమోతి, సర్పంచ్ బొమ్మసాని నరేష్, జిల్లాఉపాధ్యక్షులు వంపుగడవలచౌదరి, కార్యదర్శి జన్నునాగరాజు, నగరఅధ్యక్షులు గడ్డంరాజు, జనసేన పార్టీ నాయకులుమోకారవి బావిరెడ్డిమురళి, బడేవెంకటేశ్వరావు, నాగరాజు, యడ్లపల్లి గణేష్, కంచర్లపల్లిసీతయ్య, బ్రహ్మానందం, చిల్లంకుర్తి పిచ్చె శ్వరరావు, కాట్రగడ్డ నాంచారయ్య, అనిల్ బాబు, సాయి, బావిరెడ్డి మురళి, బొమ్మ సానినరేశ్, కర్ర రామకృష్ణ, అడుసుమిల్లి శ్రీనివాస్, పవన్, గణేశ్, గోపి, నూకలసురేష్ బాబు, మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మల్లాయిపాలెం అవులియా బాబా దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెంలో బుధవారం ఎమ్మెల్యే కొడాలి నాని పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సయ్యద్ హజరత్ షాలర్ షా ఔలియా బాబా దర్గాలో బాబావారిని ఎమ్మెల్యే నాని దర్శించుకున్నారు. తొలుత పవిత్ర గంధం, చాదర్ లను శిరస్సుపై ఉంచుకొని మైనార్టీ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మత గురువులతో కలిసి బాబా వారికి గంధం, చాదర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా మత గురువులు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే కొడాలి నాని, మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు. గుడివాడ మండలంలో విశిష్టత కలిగిన ఆవులియ బాబా దర్గాను దర్శించుకోవడం సంతోషకరమని ఎమ్మెల్యే కొడాలి నాని హార్షం వ్యక్తం చేశారు. బాబా వారి ఆశీస్సులు సీఎం జగన్, వైసిపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే నాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, వైఎస్ఆర్సిపి నాయకులు మురారి నగేష్, పాలేటి చంటి,షేక్ బాజీ, షేక్ సయ్యద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షాకీర్, ఎండి గులాబ్, ఘంటా సురేష్, తాజుద్దిన్, షమ్మ, గ్రామస్తులు, మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# పేదల ఉన్నతికి రూ. 2.57లక్షల కోట్లను పంచిన ఏకైక సీఎం జగన్





**గుడివాడ, మేజర్ న్యూస్:** పేదల ఉన్నతికి రూ. 2.57లక్షల కోట్లను పంచిన ఏకైక సీఎం జగన్మోహనరెడ్డి అని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకట్యాసరారావు (నాని) పేర్కొన్నారు. గుడివాడ మండలంలోని మల్లాయిపాలెంలో రూ. 1.11 కోట్లతో నిర్మించిన వాటర్ ట్యాంకు, రక్షితనీటి పథకాలను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు, కుట్రలు, కుతంత్రాలు సృష్టించినా, ఎంతమంది తిట్టినా, పేద ప్రజల రక్షణే పరమావధిగా వెనకడుగు వేయకుండా సీఎం జగన్ పనిచేశారని ఎమ్మెల్యే కొనియాడారు. విజయవాడ నుండి గుడివాడ వచ్చేవరకు వేలాది కోట్లతో ఫోర్ వే రహదారులు, రైల్వే ప్లై ఓవర్లను ప్రభుత్వం నిర్మిస్తున్న, రోడ్డుపక్కన చిన్న గుంటను చూపిస్తూ, అభివృద్ధి జరగలేదంటూ ప్రతిపక్షాలు చిందులు తొక్కుతున్నాయని విమర్శించారు. ప్రతిపక్ష టిడిపి కోర్టులకు వెళ్లడం వల్లనే గుడివాడ పురపాలక సంఘంలో విలీనమైన మల్లాయిపాలెంలో ఎన్నికలు జరగలేదని, గ్రామ అభివృద్ధికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ తాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. సభా వేదికపై పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు ప్రజల శ్రేయస్సుకు సీఎం జగన్ ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్పిటిసి గొళ్ళ రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, వైఫ్ ఎంపీపీ బొట్టు నాగలక్ష్మి, వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, వైఎస్ఆర్సిపి నాయకులు మురారి నగేష్, పాలేటి చంటి,షేక్ బాజీ, మాజీ సర్పంచ్ మురారి సుశీల, గోవాడ చంటి, ఘంటా సురేష్, షేక్ సయ్యద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షాకీర్, ఎండి గులాబ్, తాజుద్దిన్, షమ్ము, ఆర్కె, క్రేన్ బాబి, ఎండిఓ జ్యోతి, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,, అభిమానులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలకు తెరలేపాడు

### ఏపీలోని ప్రతిపక్షాలపై మాజీ మంత్రి కొడాలి నాని సెటైర్లు



**గుడివాడ, మేజర్ న్యూస్:** జగన్మోహనరెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం లేక చెల్లెమ్మ, వదినమ్మలతో చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలకు తాజాగా తెర లేపాడని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాల కుట్రలను విమర్శిస్తూ ఎమ్మెల్యే మీడియాతో బుధవారం ముచ్చటించారు. ఒకపక్క దత్తపుత్రుడు, ఇంకోపక్క ఉత్త పుత్రుడు, ఇప్పటివరకు బిజెపి వదినమ్మను, తాజాగా ఇప్పుడు కాంగ్రెస్ చెల్లెమ్మను వెనకాల నిలబెట్టుకొని గుంట నక్క చంద్రబాబు మాయమాటలతో ఎన్నికలకు మరోమారు ప్రజల్లోకి వస్తున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. వీళ్ళందరూ ఉన్నా ధైర్యం సరిపోక ఇటీవల ఢిల్లీ పెద్దలని మబ్బులో పెడదామని చంద్రబాబు వెళ్లి బొక్కబోర్లా పడ్డాడన్నారు. అక్కడ ఉన్నది అమిత్ షా, మోడీ కావడంతో వాళ్లిచ్చిన ఆఫర్ దెబ్బకు గింగ్రాలెత్తి హైదరాబాద్ లో మంచంపై పడ్డాడన్నారు. ఈ దెబ్బతో వారం నుండి ఏపీకు రావడం లేదన్నారు. ఢిల్లీ పరిణామంతో చంద్రబాబు పరిస్తితి ముందు నుయ్యి, వెనక గొయ్యిలా మారిందన్నారు. వచ్చేఎన్నికల్లో వీరందరినీ ప్రజలు కట్టకట్టి బంగాళాఖాతంలో కలిపే రోజు దగ్గరలోనే ఉందని కొడాలి నాని ప్రతిపక్ష పార్టీలపై సెటైర్లు వేశారు.

## ఈడో టెక్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ

**నందిగామ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేట ట్రెండ్స్ బిల్డింగ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈడోటెక్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ బుధవారం ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు మెరుగైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. మన నందిగామ ప్రాంతంలో ఇటువంటి కన్సల్టెన్సీ కార్యాలయాలు ఏర్పాటు




చేయడం వలన విద్యార్థులకు అందుబాటులో ఉన్నత విద్య కొరకు ప్రఖ్యాత యూనివర్సిటీల వివరాలు, వారి గైడ్ లైన్స్ తదితర సమాచారం లభిస్తుందని.. తద్వారా వారి భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పటాన్ కరిముల్లా, సిపిఎం నాయకులు ఖాసిం,లాల్ సలాం, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దయచేసి వ్యవస్థను కాపాడండి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చేతులెత్తి వేడుకుంటున్నా...... దయచేసి వ్యవస్థను కాపాడండి అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో తలపెట్టిన అడుగుదాం ఆంధ్రా కార్యక్రమం గోడపత్రికను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో పాలనా రంగం పూర్తిగా విలువలు కోల్పోయి రాష్ట్రం అదోగతి పాలయ్యిందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేక పరిశ్రమలు రాక అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయిందని ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుంగా యువతను పూర్తిగా నిర్వీర్యామం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వంతో పోరాడితే తప్ప సాధించలేమని ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ ఉద్యోగులు, డిఎస్సి అభ్యర్థులను ఉదాహరణగా చెప్పారు. మోగా డిఎస్సి ప్రకటిస్తామని హామీలు ఇచ్చి, దగా డిఎస్సీ ప్రకటించి నిరుద్యోగులను మోసం చేసి, ప్రశ్నించిన వారిపై వ్యవస్థను ఉపయోగించి వారి గొంతు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో పాలన వ్యవస్థలు తమ విలువలను కోల్పోయాయని, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్ అధికారులు స్వేచ్ఛగా తమ పాలన కొనసాగించలేక బానిసలుగా బ్రతుకుతున్నారని, దేశంలో అత్యుత్తమ ప్రమాణాలు కల ఐ.ఎ.ఎస్.ఐ.పి.ఎస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబు నిజాయితీ గల కలెక్టర్ అయితే శ్రీకాకుళం, పాపవినాశనం గ్రామాల్లో జరిగే అక్రమ ఇసుక త్రవ్వకాలపై విచారణ జరపాలని మండలి డిమాండ్ చేశారు. శ్రీకాకుళం గ్రామస్థులు ఎన్ని సార్లు జిల్లా కలెక్టర్కు పిర్యాదు చేసిన పట్టించుకోకుండా మంగళవారం తోటవల్లూరు వెళ్ళి అక్కడ ఇసుక అక్రమ రవాణా జరగడం లేదని ఎస్.ఇ.టి రిపోర్టులో రాయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తోట్లవలూరు వెళ్ళిన కలెక్టర్కు పక్కనే ఉన్న శ్రీకాకుళం, పాపవినాశనం వద్ద విచ్చలవిడిగా తోలుతున్న ఇసుక కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు నిజాయితీ గల, నిబద్ధత గల అధికారి అయితే ఈ రోజు అయిన శ్రీకాకుళం, పాపవినాశనం క్వారీలను సందర్శించి అక్కడ జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలని ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలని చేతులెత్తి వేడుకుంటున్నారన్నారు.

**అడుగుదాం ఆంధ్రా పోస్టర్ ఆవిష్కరణ :** జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో జరగబోయే అడుగుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో మండలి బుద్ద ప్రసాద్ చేతుల మీదుగా అడుగుదాం ఆంధ్రా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండమూడి చౌదరి మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి



అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను వ్యతిరేకిస్తూ జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో పిబ్రవరి 25 వ తేదిన ఉయ్యూరులో బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఎం.పి కింజరాపు రాంమోహన్నాయుడు, మాజీ ఎం.పి కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్లు ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి పాదయాత్రలో అమలుకు నోచుకోని అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత మోసం చేశారన్నారు. సి.పి.ఎస్ రద్దు, మధ్యపానం నిషేదం, జాబ్ క్యాలెండర్ వంటి అనేక హామీలను ఇచ్చి వాటిని తుంగలో తొక్కారన్నారు. నేడు ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో ఉయ్యూరులో జరిగే అడుగుదాం ఆంధ్రా బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గోని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు ఎం ఆదినారాయణ, కార్యదర్శి కర్రా సుధాకర్, తెలుగు యువత నేతలు రావి రత్నగిరి, మద్దూరి కాంతారావు, కురాకుల ప్రసాద్, తాడికొండ చిన్న, మేడికొండ విజయ్,పి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు తండు గంగాధర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేదాద్రి ఆలయంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** వేదాద్రి పుణ్యక్షేత్రం యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 2 కోట్ల రూపాయల నిధుల మంజూరు కావడం తో అదనపు గదుల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తలు వెలగపూడి ఇందిరాదత్తుతో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడానికి సంఖ్యలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని అన్నారు. ఆలయ సత్రలను అభివృద్ధి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించి అదనంగా గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వేదాద్రి దేవాలయానికి మరిన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పర్యాటక కేంద్రంగా చేసి టూరిజం బోటింగ్ ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దేవాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాల రాజా సేవలు చిరస్మరణీయం



**జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** నాగార్జున సాగర్ ఆనకట్ట ప్రదాత, అపర భగీరథుడు ముక్త్యాల రాజా వాసిరెడ్డి రామ గోపాల కృష్ణ మహేశ్వర ప్రసాద్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జగ్గయ్యపేటలోని పద్మావతి నగర్ లో ఘనంగా నిర్వహించారు వెలగపూడి ఇందిరాదత్ తో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ముక్త్యాల రాజా చేసిన అవిరళ కృషి మరువలేనిదని కొనియాడారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న ప్రజలను నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా ఆదుకున్న గొప్ప మహనీయుడని అన్నారు. నాగార్జున సాగర్ డ్యాం ముక్త్యాల రాజా కార్యదక్షతకు, దేశ సేవాతత్పరతకు, నిస్వార్ధ సేవా నిరతికి గొప్ప ఉదాహరణ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా భాసిల్లేందుకు ముక్త్యాల రాజా శక్తికి మించి శ్రమించారని ఉన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని జగ్గయ్యపేటలో నెలకొల్పడం ముదావహమని ఉదయభాను తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలందించాలి

### ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ ఆసుపత్రుల కు ధీటుగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందిం చాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం డా. నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల, ఆసుపత్రి డెవలప్మెంట్ సొసై టీ అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధ్యక్షతన నిర్వహిం చారు. సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై చర్చించా రు. ముఖ్యంగా ప్రస్తుతమున్న కళాశాల ఆసుపత్రి జల వనరుల శాఖకు సంబంధించిన స్థలంలో లీజుకు ఉన్నందున శాశ్వత భవన నిర్మాణాలకు రెండున్నర ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఆయుష్ మిషన్ నిధులను భవన నిర్మాణాలకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఆయుర్వేదిక్ లో ప్రాచీన కాలం నుండి పేరొందిన కాయ చికిత్స, పంచ కర్మ, ద్రవ్య గుణ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఐతే పంచకర్మ చికిత్సకు కేరళ రాష్ట్రం వరకు వెళ్లనవసరం లేకుండా స్థానికంగానే ఈ చికిత్స విధానాన్ని మరింత మెరుగుపరచి ప్రాచుర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వన్ టౌన్ లోని బాయ్స్ హాస్టల్లో మినీ ఇండోర్ గేమ్స్ హాల్ నిర్మాణం చేపట్టే విధంగాను, కళాశాల ఆసుపత్రి ప్రాంగణంలో మరింత మెరుగైన డ్రైనేజి వ్యవస్థను రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల ఆసుపత్రిలో ఆయుర్వేదిక్, గైనిక్, ఇ ఎన్ టి, జనరల్ మెడిసిన్, కాయ చికిత్స వంటి 14 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతిరోజూ ఆసుపత్రికి రెండువందల నుండి మూడు వందల వరకు రోగులు వైద్య పరీక్షలు ఇతర చికిత్సలకు వస్తుంటారని,ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న వైద్య కళాశాలలో 500 మంది వరకు వైద్య విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారని మెంబర్ కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సాయి సుధాకర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో సభ్యులు మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ జి. రఘునందన్, వెంకట సత్యనారాయణ, జె. భాస్కర్, డా. పివిఎస్. విజయ్ భాస్కర్, డా.కె. శాంతి, డి. నాగేశ్వరావు, ఎపిఈయంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. నాగార్జున రావు, సపరింటెంటెంట్ డా. రాజేశ్వరి ఉన్నారు.



### చుండూరు నరసింహారావు భౌతికగాయానికి నివాళి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మునగపాడు గ్రామం మైలవరం నియోజకవర్గంచెరువుమాధవరం సొసైటీ బ్యాంకు ప్రసిడెంట్ చుం దూరు విష్ణు తండ్రి గారైన చుండూరు నరసింహ రావు గత కొద్ది కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఈ రోజు తుది శ్వాస విడిచినా రు.విషయం తెలుసుకున్న జి. కొండూరు మండల జడ్పిటిసి మందా జక్రధరరావు జక్రి, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ లు వైస్సార్సీపీ నాయకులు అందరు కలసి వారి యొక్క భౌతిగయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారుఈ కార్యక్రమంలో మునగపాడు గ్రామ సర్పంచ్ పగిడాల వెంకటేశ్వరరావు, దుగ్గిరాలపాడు గ్రామ సర్పంచ్ జడ రాంబాబు, గంగినేని పాలెం గ్రామ సర్పంచ్ పిల్లి రామారావు, తెల్లదేవరపాడు గ్రామ సర్పంచ్ ఉమ్మడి ప్రసాదు, వైఎస్ఆర్సిపి నాయకులు నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, మండల శేషయ్య, రామావత్ శ్రీనివాసరావు, గరికపాటి జైపాల్, గరికపాటి బావన్, మున్నంగి రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ నేత కరీం మృతి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్, వైసీపీ సీనియర్ నాయకులు అబ్దుల్ కరీం ( 66) మృతి చెందారు. కొంతకాలంగా గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్న కరీం బుధవారం ఉదయం కబేళా రోడ్డులోని తన స్వగృహంలో తుది శ్వాస విడి చారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్, వైసీపీ మైనారిటీ నాయకుడు అబ్దుల్ కరీం మృతి వైసీపీకి తీరని లోటని అవనిగడ్డ ఎమ్మెల్యే, మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ సింహాద్రి రమేష్ బాబు అన్నారు. బుధవారం చల్లపల్లి రాధా నగరులో కరీం భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులు అర్పించారు. కరీం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కరీం మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, వల్లూరి ఉమ, యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, కొల్లూరు కోటేశ్వరరావు, కళ్ళేపల్లి లక్ష్మి, నడకుదుటి ఆదిలక్ష్మి, తోట శ్రీనివాసరావు, మాతంగి రమ్య, గురిపర్తి సురేష్, పిఎసిఎస్ ల చైర్ పర్సన్ లు, చల్లపల్లి ఉపసర్పంచ్ మువ్వునేని నాని, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టిడిపి నాయకులు సజ్జా చలపతి, షేక్ నబీ గోరి, జనసేన జిల్లా నాయకులు ఉస్మాన్ షరీఫ్, వైసీపీ, మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని), ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, పార్టీ నాయకులు సయ్యద్ జహీర్, అబ్దుల్ కమాల్, అబ్దుల్ అర్షద్, అల్లంశెట్టి చలం, పరుచూరి వెంకన్నబాబు, కోట అంజియ్య, యద్ల జగదీష్, సయ్యద్ రఫీ, జుజ్జువరపు భాగ్యారావు నివాళులు అర్పించారు.

## టీడీపీ - జనసేన పార్టీ కార్యాలయానికి ప్రజా దర్బార్‌గా నామకరణం





**గుడివాడ, మేజర్ న్యూస్:** వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానుల సంక్షంలో గుడివాడ ఏలూరు రోడ్డులోని వెంకటేశ్వర రెస్టు హోమ్ పక్కన టీడీపీ - జనసేన కార్యాలయాన్ని టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము బుధవారం ప్రారంభించారు. అనంతరం వెనిగండ్ల మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి పరిష్కరించేందుకు ఇందులో కృషి జరుగుతుందన్నారు. అందుకే టీడీపీ - జనసేన పార్టీ కార్యాలయానికి ప్రజాదర్బార్ గా నామకరణం చేసినట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాక్షసుడు, దుర్మార్గుడైన కొడాలి నానిని సాగనంపి, నెహ్రూ చౌక్ లో పాతరేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. తన వల్ల చనిపోయిన వారి చావులకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడు తూ 20ఏళ్లుగా ఎమ్మెల్యే నాని ప్రజల నుండి తప్పించుకు తిరుగుతు న్నాడన్నారు. అధికారంలో లేక పోయిన ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్న వెనిగండ్ల రాముని వచ్చేఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. సమస్యలపై ఎమ్మెల్యే ఇంటి ముందు ప్రజలు నుచుంటే, వెనుక గేటు నుండి కొడాలి నాని పారిపోతాడని సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గొర్జి సత్యనారాయణ ఎద్దేవా చేశారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కోసరాజు బాపయ్య చౌదరి, నందివాడ మండలం అధ్యక్షుడు దానెటి సన్యాసిరావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జిల్లా నాయకులు పాలంకి సారథి, కునపురెడ్డి రామకృష్ణ, సీనియర్ టిడిపి నాయకులు సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, నెరుసు చింతయ్య, కంచర్ల సుధాకర్, పెద్ది వీరభద్రరావు, యార్లగడ్డ సుధారాణి, మద్దాలి ఇస్సాక్, గోకవరపు సునీల్, గుత్తా చంటి, షేక్ ఇబ్రహీం, కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, పెదబాబు, పార్టీ నాయకులు సిరిపురపు తులసీ రాణి, కొల్లి రమ్య, మెరుగు మోజెస్, ముక్తినేని అమర్ బాబు, పిల్లా సాల్మన్, అల్లడ శ్రీనివాస్, మిక్కిలినేని రమేష్, అట్లూరి రమణబాబు, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ-జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



### 16న జగ్గయ్యపేటలో గవర్నర్ పర్యటన

**జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ నెల 16వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని, 31వ వార్డ్ విష్ణు ప్రియ నగర్ లో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన150 అడు గుల జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు జగ్గయ్యపేటకు రానున్నారు. ఈ సందర్భంగా సంబంధించిన ఏర్పాట్లును ఏ.సి.పి డాక్టర్ రవి కిరణ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావుతో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పరిశీలించారు.సభా వేదికను, కార్యక్రమ షెడ్యూల్ వివరాలను సంబంధిత అధికారులతో కలిసి ఉదయభాను చర్చించారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ నవ్యాంధ్రకు ముఖద్వారంగా ఉన్న జగ్గయ్యపేట పట్టణంలో జాతీయ రహదారికి పక్కన పట్టణ వైభవాన్ని చాటేలా పురపాలక సంఘం ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండా, ఎకరంనర స్థలంలో ఆహ్లాదకరమైన పార్కు, చుట్టూ ప్రహరీ, ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఇది రెండో స్థానంలో నిలుస్తుందని అన్నారు. జగ్గయ్యపేట సుందరీకరణలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 16వ తేదీన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జరగనున్న ఈ జెండా ఆవిష్కరణ మహోత్సవానికి జగ్గయ్యపేట పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్లు నంబూరి రవి, అల్లూరి భాస్కర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్ గింజుపల్లి కృష్ణ, మన్నే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### చర్చ్ కి వాటర్ ఫ్రిడ్జ్ శాంతమ్మ జ్ఞాపకార్థం బహుకరణ



**చందర్లపాడు, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** మండలంలోని కోనయపాలెం గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షు లు మార్నపూడి వర కుమార్ మా తృమూర్తి శాంతమ్మ జ్ఞాపకార్థం చర్చి కి వచ్చే వారికి వేసవి కాలం దృష్టి లో ఉంచుకొని వాటర్ ఫ్రిడ్జ్ అందజేశారు. అనంతరం చర్చి ఫాదర్ విజయభాస్కర్ వరప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు, మార్నపూడి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### రూ.36 లక్షలతో నూతనంగా ఆలయ నిర్మాణం



**చందర్లపాడు, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** మండలంలోని మునగాలపల్లి గ్రామంలో దేవాదాయ శాఖ సి.జి.ఎఫ్ నిధులు రూ.36 లక్షలతో నూతనం గా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు, యాగాది కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హిందూ దేవాలయాల అభివృద్ధికి.. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తున్నా రని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి, కుల్చివేతలకు గురైన దేవాల యాలను కూడా.. సీఎం వైయస్ జగన్ ప్రత్యేక శ్రద్ధతో నూతన ఆలయాల నిర్మాణం.. ఆలయాల అభివృద్ధికి దూపదీప నైవేద్యాల కింద ఆర్థిక సహకా రం అందించటం చేస్తున్నారని చెప్పారు. ఈ నాలుగున్నరేళ్లలో నందిగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వ సహకా రంతో ఆలయాలు నిర్మించామని.. ఆలయాల మరమ్మతులు, పునర్నిర్మాణా లకు కూడా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించామని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కి వేద పండి తులు ఆశీర్వచనాలు అందజేసి.. స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.